
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 18, ఏప్రిల్ 2025 16 పేజీలు


## ప్రజల దృష్టి మరల్చేందుకే బీజేపీ కక్షాపూరిత రాజకీయాలు




16లో.. టీపీసీసీ ధర్నాలో మంత్రి శ్రీధర్ బాబు

# క్షణ క్షణం ఉత్కంఠ

## ఏ క్షణమైనా పోలీస్ శాఖలో బదిలీలు



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: క్షణ క్షణం ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఖాకీల బదిలీల అంశం.. గత కొంతకాలంగా కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ శాఖలో జరుగనున్న బదిలీలు, పోస్టింగులపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.. ఎవరు బదిలీ అవుతారు..ఎప్పుడు బదిలీ అవుతారు..అదృష్టం ఎవరిని వరిస్తుందో అన్నట్లుగా కొంతమంది అధికారులు బిక్కు బిక్కు మంటూ ఎదురుచూస్తున్నారు... ఐజి దగ్గర ఆర్డర్స్ అయినప్పటికీ జిల్లా ఆర్డర్స్ కోసం అధికారులు ఎదురుచూస్తున్నట్లు విశ్వనియ సమాచారం....

**కాసులదే పైచేయి:** పోలీస్ ల బదిలీల్లో కాసులదే పైచేయి అని తెలుస్తుంది. పైరవీలకు ప్రాధాన్యత ఇవ్వని అధికారి ఉన్న సమయంలో బదిలీ అయిన అధికారులు కాసులు పెట్టి పక్కా జిల్లాలో పోస్టింగ్ లు దక్కించుకున్న విషయం విధితమే.ప్రస్తుతం ఉన్నతాధికారి మారడంతో మళ్ళీ కరీంనగర్ కమిషనరేట్ లో పని చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. అధికారపార్టీ నేతల సిఫారసు లేఖలు ఇచ్చినవారికే పోస్టింగ్ లు వస్తాయని తెలిసి, కాసుల సూట్ కేసులు పట్టుకొని మరి లేఖలు సంపాదించినట్లు సమాచారం..అయితే అధికారులు ఒకటి తలిస్తే నేతలు మరొకటి తలిచినట్టు సూట్ కేసులు తెచ్చిన ప్రతి ఒక్కరికి సిఫారసు లేఖలు ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఒక్కో పోస్టింగ్ కు ఇద్దరు లేదా ముగ్గురికి లేఖలు ఇవ్వడంతో బదిలీల ప్రక్రియ జాప్యం అవుతున్నట్లు సమాచారం.కొంతమంది అధికారులు వారికే పోస్టింగ్స్ వచ్చినట్లు కూడా ప్రచారం చేస్తుండటం విశేషం..





2లో..

## శృంగేరి పీఠం అనుమతులతో
# రాజన్న ఆలయ అభివృద్ధి

2లో..



- ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదు
- అభివృద్ధి పనులకు భూసేకరణ పెండింగ్ లేదు
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్
- వేములవాడ ఆలయ అభివృద్ధిపై సమీక్ష

వేములవాడ, ప్రభాతవార్త : శృంగేరి పీఠం అనుమతులతోనే రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. గురువారం వేములవాడలో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణం సందర్భంగా చేపట్టనున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.

# లారీ, ఆర్టీసీ బస్సు ఢీ...

- రాజీవ్ రహదారిపై ఘటన
- సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్లనే కారణం ?
- 7గురికి తీవ్ర గాయాలు, 27 మందికి స్వల్ప గాయాలు
- క్షతగాత్రులను పెద్దపల్లి ఆసుపత్రికి తరలింపు



2లో..

పెద్దపల్లి, ప్రభాతవార్త : లారీ, ఆర్టీసీ బస్సు ఢీ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఈ ఘటన పెద్దపల్లి మండలం అందుగులపల్లి!!అప్పన్నపేటల మధ్య రాజీవ్ రహదారిపై జరిగింది. గోదావరిఖని డిపోకు చెందిన టిఎస్ 02 యుబి 9326 నెంబర్ గల పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుంచి గోదావరిఖనికి వస్తుండగా, బసంతనగర్ నుంచి పెద్దపల్లికి వస్తున్న టిఎస్ 22 టి 0450 నెంబర్ గల మట్టి లారీని ఢీకొట్టింది.

# క్షణ క్షణం ఉత్కంఠ

**క్యాస్ట్ ఈక్వేషన్ ప్రధానమా:**

జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో పనిచేసేందుకు కుల సమీకరణలు కూడా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తమవర్గం అధికారులకు పోస్టింగ్స్ అవకాశం ఇవ్వాలని పట్టుబట్టి లేఖలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయమై గతంలో కూడా పొలిటికల్ వర్సెస్ పోలీస్ గా మారిన సంగతి తెలిసిందే. గతంలో ఓ మంత్రి తన సామాజికవర్గానికి చెందిన ఇద్దరు అధికారులకు పోస్టింగ్ ఇప్పిస్తే, అప్పటి సీపీ చేర్చుకోకపోవడం కూడా చర్చనీయాంశం అయ్యింది. రిజర్వ్ నియోజకవర్గాల్లో అగ్రకుల అధికారులకు పోస్టింగ్ ఇచ్చి డబ్బులు దండుకున్నారని మాజీ ఎమ్మెల్యే పై ప్రస్తుత ఎమ్మెల్యే ఆరోపణలు చేయడమే కాక తన వర్గం వారిని విధుల్లో చేరనివ్వలేదని పోలీస్ ఉన్నతాధికారిపై సైతం బహిరంగ విమర్శలు చేసిన సంఘటనలు లేకపోలేదు.

**లెక్కకు మించిన లేఖలతో కొత్తచిక్కు:**

వాటాలు, లెక్కలు తేలాకే పోస్టింగ్స్ అన్న చందంగా పరిస్థితులు నెలకొన్నాయి... డబ్బులు, సామాజిక వర్గ సమీకరణాతో సిఫారసు లేఖలు ఇవ్వడం కూడా కొత్త చిక్కులకు దారితీస్తుంది. ఒక్కో పోస్టింగ్ కు ఇద్దరు, ముగ్గురికి లేఖలు ఇవ్వడం కూడా బదిలీలకు జాప్యం జరుగుతుందని తెలుస్తుంది...

జిల్లా పోలీస్ శాఖ పోస్టింగ్స్, బదిలీల్లో ఎవరి ప్రమేయం ఉండనుంది, ఎవరి పెద్దన్న పాత్ర పోషించనున్నారు.. అనే విషయం తెలియాలంటే మరికొంత సమయం వేచి చూడాలా లేక ఈ ఉత్కంఠకు తెరదించనున్నారా అనే అంశం మాత్రం కొలిక్కి రావడం లేదు..డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తుందా.....రాజకీయ నాయకులే చక్రం తిప్పనున్నారా.... అనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది.

# ప్రజల దృష్టి మరల్చేందుకే బీజేపీ కక్షాపూరిత రాజకీయాలు

**మంథని ప్రభాతవార్త**

తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కక్షా పూరిత రాజకీయాలకు. పాల్పడుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షీ నటరాజన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ 12 ఏళ్ల కిందటి కేసును ఇప్పుడు తెరపైకి తీసుకురావడం వెనుకున్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, అంతర్జాతీయ స్థాయిలో తగ్గుతున్న రూపాయి విలువ, నిరుద్యోగం తదితర సమస్యలపై నిలదీస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. స్వాతంత్రం కోసం తమ జీవితాలను పణంగా పెట్టిన గాంధీ కుటుంబంపై రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారన్నారు. పార్టీ ఆత్మస్థైర్యం దెబ్బ తీసేలా రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందన్నారు. కక్షాపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# శృంగేరి పీఠం అనుమతులతో రాజన్న ఆలయ అభివృద్ధి

మొదటి పేజి తరువాయి..

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వాస్తు ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, కాళ బైరవ స్వామి, దక్షిణామూర్తి, వీరభద్రస్వామి, ఆంజనేయ స్వామి, సూర్య భగవానుడు, జ్వాలా ముఖి వంటి 8 ఉప ఆలయాలపై తదుపరి పాటించాల్సిన మార్గం, శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవలు, ఏకాంతంగా జరుగుతాయని, ఎటువంటి లోటు పాట్లు ఉండవని తెలుపుతూ అవసరమైన మార్గదర్శకాలు, అనుమతులను ఈ నెల 27వ తేదీన శృంగేరి పీఠం నుంచి పొందాలని అన్నారు. ఉప ఆలయాలకు ఎక్కడ కూడా అభివృద్ధి పనులలో భాగంగా మూల విగ్రహాలను కదపకుండా కాశి, జోగులాంబ దేవాలయ పరిధిలో ప్రతిపాదించిన మాదిరిగా ఎటువంటి దోషాలు లేకుండా మాత్రమే అభివృద్ధి అవుతుందని, శృంగేరి పీఠం నుంచి అనుమతులు పొంది, వారు సూచించిన మార్గాలను మాత్రమే అనుసరిస్తూ అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదని తెలిపారు. ప్రస్తుతం 76 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భూసేకరణ పెండింగ్ లేదని తెలిపారు. ఆలయ నిర్మాణ పనుల మానిటరింగ్ కమిటీని జూన్ నెలలో ఏర్పాటు చేయాలని అన్నారు. ఫేస్ 1లో రాజగోపురాలతో ప్రాకార గోడ 40కోట్ల ప్రతిపాదనలు 24 నాటికి అందించాలని అన్నారు. నిత్య నివేదన మండపం, కోటి లింగాల మండపం, నిత్య కల్యాణం, అద్దాల మండపం పూర్తి స్థాయిలో కోనేరు, అనివేటి మండపం, నాగిరెడ్డి మండపం, ప్రాకారాలు పునర్నిర్మాణం పనులు పూర్తి చేయాలని అన్నారు. వాటర్ సప్లై వర్క్స్, పారిశుద్ధ్యం సంబంధించిన



పనులు ప్రత్యేకంగా చేపట్టాలని తెలిపారు. ఫేస్ 1, 2 కింద చేపట్టే పనులను ప్రత్యేకంగా చీఫ్ ఇంజనీర్‌కు సమర్పించాలని అన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 27 నాడు శృంగేరి పీఠం మార్గదర్శకాల ప్రకారం అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేశామని, 80 ఫీట్ రోడ్డు కోసం భూసేకరణ అవార్డు సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే ఆ భూసేకరణ పూర్తవుతుందని అన్నారు.

ఈ సమావేశంలో ధార్మిక సలహాదారులు గోవింద చారి, స్థపతి వల్లి నాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఆర్అండ్‌బి సిఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, సిఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఎస్ఈ బి.లక్ష్మణ్, ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులున్నారు.





# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని 7వ వార్డు చెందిన ఓర్సు.యాదగిరి గారి కుమారుడు ఓర్స్.కర్నాకర్ మరియు కస్తూరి.నారాయణ ,శంకరయ్య సార్ గారు ఇటీవల అనారోగ్యంతో, వివిధ కారణలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఈరోజు ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు పరామర్శించినారు. వారి వెంట నాయకులు దయ్యాల మల్లారెడ్డి,కోరుకంటి రాము తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా లో జగిత్యాల పట్టణంలోని 36వ వార్డు చెందిన గట్ల శ్రీను గారి తల్లి గట్ల వెంకమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఈరోజు ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు పరామర్శించినారు. వారి వెంట నాయకులు దయ్యాల మల్లారెడ్డి,గంగిపెల్లి వేణుమాధవ్,రాపర్తి గణేష్, గట్ల కిషన్, సంధారికారి ఆనందం , గట్ల రమేష్ , రుద్ర సాయి, తదితరులు పాల్గొన్నారు.





# లారీ, ఆర్టీసీ బస్సు ఢీ...

మొదటి పేజి తరువాయి..

ఈ రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న కండక్టర్‌తో సహా 7 గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా, 27 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. అందుగులపల్లి నుండి అప్పన్నపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు రహదారి మరమ్మతు పనులు జరుగుతున్న క్రమంలో కాంట్రాక్టర్ బసంత్ నగర్ వైపు నుండి పెద్దపల్లి మీదుగా వెళ్లే వాహనాలను అందుగులపల్లి వద్ద వన్ వే ద్వారా దారి మళ్లించారు. ఇరువైపులా వెళ్ళాల్సిన వాహనాలు ఒకే దారిలో వెళ్లడం, ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిరక్ష ్యంగా సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం కారణంగా ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు చెప్పారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, బసంతనగర్ ఎస్ఐ స్వామి, పెద్దపల్లి ఎస్ఐ లక్ష ్మణ్ రావు పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని, 108, అంబులెన్సు ద్వారా క్షతగాత్రులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గాయపడ్డవారికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం కాలు విరిగి





తీవ్రంగా గాయపడ్డ కండెక్టర్ కనుకుంట్ల శ్రీనివాస్‌తోపాటు మరో ప్రయాణికున్ని ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో గోదావరిఖని డిపో బస్సు డ్రైవర్ నాగేందర్, కండక్టర్ కూకట్ల శ్రీనివాస్, ప్రయాణికులు ఎనగందుల ప్రేమలత కొత్తగట్టు, కొండ్ర రాధ, చిరంజీవి, తనుశ్రీ, మోక్షశ్రీ (పెద్దపల్లి), నాగలక్ష్మి ్మ, సహాత్ర (మంచిర్యాల), సౌజన్య (కన్నాల), శోభారాణి (మందమర్రి), రాజమ్మ (జిడి



నగర్), అనిల్ కుమార్ (అందుగులపల్లి), సుజాత (సుల్తానాబాద్), కొయ్యడ సంపత్, కొయ్యడ రజిత ఉన్నారు. వీరికి పెద్దపల్లి ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. కాగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పెద్దపల్లి ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని సూపరింటెండెంట్ శ్రీధర్‌కు సూచించారు. సంఘటనపై ఆర్టీసీ అధికారులు, పోలీసులను ఎమ్మెల్యే ఆరా తీశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన్న

### పండించిన పంటను కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం :ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి, మడక, కనగర్తి, పిట్టల ఎల్లయ్య పల్లి, గుండ్లపల్లి గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపి ల ద్వారా ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు పండించిన ధాన్యానికి కూడా ఎలాంటి కటింగులు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించినారు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవినీతి జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సన్న వడ్లకు ప్రస్తుతం కూడా బోనస్ 500 చొప్పున అందించడం జరుగుతుందన్నారు. సాగునీరు కాలువ ద్వారా చివరి భూములకు అందించడానికి ప్రణాళికాబద్ధంగా అధికారులు, రైతుల సహకారంతో ఎలాంటి సమస్యలు లేకుండా పంటలను గట్టెక్కించడం జరిగిందని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లోనూ రైతుల సంక్షేమమే తన పరమావధిగా భావించి కృషి చేస్తానని చెప్పారు మానేరు, హుస్సేన్ మియా వాగుల నుండి లారీల ద్వారా ఇసుక రవాణాను నిలుపుదల చేయించి రైతుల కోసం పంట పొలాల కోసం నీటి నిల్వలను పెంపొందించడానికి ఎంతో శ్రమపడి కృషి చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు ప్రతి ఒక్క క్షణం కూడా రైతుల సంక్షేమం కోసమే తాను పాటుపడుతున్నానని ఎమ్మెల్యే చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల బాగోగుల కోసమే పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఇందులో రుణమాఫీ చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. రైతుల సంక్షేమాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై నిత్యం బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచులు ఆకుల మహేందర్ అంకం రమేష్ పడాల రాజు పుప్పాల శంకర్ మాజీ వైస్ ఎంపీపీలు అంబాల కొమురయ్య, పిట్టల రవికుమార్ ఏపీఎం లతమంగేశ్వరి సిఓ అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి మధు యాదవ్, రాగిడి రవీందర్ రెడ్డి చొప్పరి రాజయ్య కొట్టే దేవేందర్ నీర్ల శ్రీనివాస్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ రెడ్డి రజనీకాంత్ యూత్ మండల అధ్యక్షులు సిరి సేట్టి రాహుల్ గౌడ్ వంగ శ్రీనివాస్, మహేందర్ రెడ్డి ఊడిగే సదయ్య మచ్చ నర్సింగం రాచర్ల రాకేష్ మార్క సతీష్ ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ చంద్రారెడ్డి సాగర్ రెడ్డి తోపాటు ఐకెపి సీసీలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులతో నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం లో జగిత్యాల నియోజకవర్గ పంచాయతీ రాజ్, వెటర్నరీ,హెల్త్ అధికారులతో మరియు జగిత్యాల పురపాలిక సంఘ కార్యాలయం లో గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమీక్షలో చర్చించిన అంశాలుతెలంగాణ రాష్ట్రంలో మంజూరైన పల్లెదావకాన బస్తీ దావకానాల పూర్తి అయిన, కావల్సి న పనుల పురోగతిపై చర్చించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గానికి మం జూరైన అంగన్వాడి కేంద్రాల నిర్మాణ పనుల విష యంలో అధికారులను ఆరా తీయడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్, జగిత్యాల, వెల్దుర్తి , తుంగూర్ ,రెచపల్లి గ్రామాల్లో పశు దవాఖానలు నూతన,అదనపు పనుల విషయంలో చర్చించడం జరిగింది. జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో 3 కోట్ల తో నిర్మిస్తుబ్బాలసదన్ నిర్మాణ పనులను అదనంగా ఉన్న 75లక్షల నిధులు పనుల సద్వినియోగం పై చర్చించడం జరిగింది . జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయిన సి ఆర్ ఆర్ నిధులు 30కోట్ల టెండర్ ప్రక్రియ,పనుల త్వరిత గతిన పూర్తి చేయడం పై చర్చించడం జరిగింది.జగిత్యాల మున్సి పల్ లో5కోట్ల నిధులు ఉండగా పనుల కేటాయింపు పై ,పట్టణంలో పారిశుధ్యం,త్రాగు నీరుడంపింగ్ యార్డు విషయం లో చర్చించడం జరిగింది.డంపింగ్ యార్డు నిర్వహణ,తడి పొడి చెత్త నిర్వహణ పై ప్రజలలో చైతన్య పరచడం,అమలు చేసే అవకాశం గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్, ఈఈ లక్ష్మణ్ రావు, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్,కమిషనర్ స్పందన,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం

### ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:

అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఓదెల మండలంలోని బయమ్మపల్లి, శానగొండ, రూప్ నారాయణపేట, జీలగుంట గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు సంబంధించి అంచనాలను రూపొందించాలని మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ కు అదే విధంగా సంబంధిత అధికారులకు సూచించారు వర్షానికి దెబ్బతిన్న పంటల నివేదిక అందిన వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు గత ప్రభుత్వం అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు ఎలాంటి సహాయం అందించలేదని ఆయన గుర్తు చేశారు అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానని రైతులు అధైర్య పడవద్దు అని తెలిపారు అనంతరం ఇందుర్తి గ్రామంలో రాళ్ల వర్షానికి ఇల్లు దెబ్బ తినడంతో బాధితురాలు స్వరూప ని ఓదార్చి వారికి నష్టపరిహారం అందేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్ పడాల రాజు అంకం రమేష్ అంబాల కొమురయ్య గుండేటి మధు యాదవ్ కట్కూరి సమ్మిరెడ్డి రాగిడి రవీందర్ రెడ్డి నిర్ల శ్రీనివాస్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ రెడ్డి రజనీకాంత్ యూత్ మండల్ అధ్యక్షులు సిరి శెట్టి రాహుల్ వంగ శ్రీనివాస్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# అనారోగ్యంతో యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీ మ్మపూర్ గ్రామంలో కాల్వ రవి(33) అనే యువకుడు అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన మృతుడు రవి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతూ రవి ఇంట్లోనే మృతి చెందినట్లు తెలిపారు. రవి మృతితో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు చిన్నపిల్లలు ఉన్నారు. మృతుడి రవి భార్య గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతుంది. నిరుపేద మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాలువలను పరిశీలించిన ఇన్‌ఛార్జి కమిషనర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 5వ డివిజన్ మల్కాపూర్ శివారులో ప్రమాదకరంగా మారిన కల్వర్టు కాలువను, శ్రీనగర్ కాలనీలోని పోలీస్ కమిషనర్ కార్యాలయం ముందు ఉన్న కాలువను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ గురువారం సందర్శించి, పరిశీలించారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే కాలువల వల్ల రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# చందుర్తిలో దొంగల బీభత్సం

చందుర్తి,ఏప్రిల్ 17: ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు, పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే చోరి జరగడం గమనార్హం.మండల కేంద్రానికి చెందిన సిర్రం రాజవ్వ, వెంగల వినోద, ప్రశాంత్ ఇండ్లలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. రాజవ్వ రోజువారీగా కోడలు ఇంట్లో పడుకోవడానికి వెళ్లగా, వినోద ఉగాది పండగకు కరీంనగర్ లోని కొడుకు వద్దకు వెళ్లగా తాళం వేసి ఉండడంతో తలుపులు బద్దలు కొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గురువారం ఉదయం తాళం పగిలి ఉండడాన్ని గమనించిన స్థానికులు రాజవ్వ, వినోదలకు సమాచారం ఇచ్చారు, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య లు ఘటనా స్థలికి చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించారు.క్లూస్ టీం అనుమానిత ప్రాంతాలల్లో ఆధారాలను సేకరించింది.కాగా రాజవ్వ ఇంట్లో 15,000 వేల నగదు, వినోద ఇంట్లో 25,000 నగదు చోరీ జరిగిందని వారు విలపించారు. అలాగే పాస్టర్ గా పనిచేసే ప్రశాంత్ కు చెందిన పల్సర్ బైకు ఎత్తుకెళ్లారు, మండల కేంద్రంలో దొంగలు బీభత్సం చేయడంతో పలువురు భయాందోళనకు గురవుతున్నారు.

# రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట రైల్వే స్టేషన్ లో రైల్వే ట్రాక్ పై హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడకు చెందిన పొట్టబత్తిని సురేందర్(69) అనే వృద్ధుడు గురువారం ఉదయం 7 గంటల సమయంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మద్యం త్రాగుడుకు బానిసై ఆర్థిక ఇబ్బందుల వలన మనస్తాపం చెంది ఏదో రైలు బండి కిందపడి ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని, మృతుని భార్య సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కోర్కల్ మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్, డ్రైవర్ లు ఈరవెని శ్రీనివాస్, పూసల శంకర్ లు అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తుండగా అటు వైపు గస్తికి వెళ్ళిన పోలీసులు వాటిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించగా ఎస్ఐ తోట తిరుపతి వారి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గురువారం తెలిపారు.

# శిలా ఫలకాన్ని పగులగొట్టిన ఘటనపై కేసు నమోదు

### ఎస్సై సందేబోయిన శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

గురువారం రోజున రాత్రి సమయంలో చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామ ప్రాథమి కొన్నత పాఠశాల ముందు గత కొన్ని నెలల ముందు అభివృద్ధి పనుల నిమిత్తం నిర్మించిన శిలాఫలకంను గు ర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టినందున అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్యాల నిరంజన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదని ఎస్సై సందేబోయిన శ్రీనివాస్ తెలిపారు. వీరు మాట్లాడుతూ ఇట్టి కేసులో దర్యాప్తు కొనసాగుతుందని, శిలఫలకాన్ని పగులగొట్టిన వ్యక్తులను కచ్చితంగా పట్టుకొని చట్ట పర చర్యలు తీసుకుంటామని, అనుమానిత వ్యక్తులను విచారణ చేస్తున్నామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మంత్రి ప్రారంభించిన శిలా ఫలకాన్ని పగులుగొట్టడం మండలం లో చర్చంశనీయమైంది.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I **Katkam Kalyan** S/o Katkam Ganga Sayab Alias Gangareddy R/o 1-125, Mogalpet, Mallapur, Jagtial, Telangana-505331. I have changed my name from katkam Kalyan S/o Katkam Ganga Sayab Alias Gangareddy to **Katkam Kalyan S/o Katkam Ganga Sayab.** (Ro.No.1978)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పలు వార్డుల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణంలోని 2, 3, 4, 16వ వార్డుల్లో ఆయా వార్డు ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ కుల రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయన్నారు. విభేదాలు సృష్టిస్తూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ




చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, నయీమ్ సోగ్రాబి, వార్డ్ ఇంచార్జిలు బలిజ రాజా రెడ్డి, పసుల క్రిష్ణ ప్రసాద్, తెడ్డు విజయ్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ముజబిత్, వసిద్,అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు, జిందమ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళి, పేట భాస్కర్ నాజుముద్దీన్, ఎంబేరి సత్య నారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, చిట్యాల లక్ష్మీనారాయణ, మ్యాదరి లక్ష్మణ్, కట్కమ్ దివాకర్, షహీద్, మొహ్మద్ షేక్, చిట్యాల అశోక్, సయ్యద్ అజర్, యూట్యూబ్ రాజు, కండ్లె నరేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

భీమారం, ప్రభాతవార్త



మేడిపల్లి మండలంలోని వల్లంపెల్లి,కల్వకోట, కొండాపూర్, వీలయాతా బాద్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చెర్మెన్ మ్యాదం వినోద్ యాదవ్, ప్యాక్స్ చైర్మెన్ మెన్నేని రవీందర్ రావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దలారుల వద్ద అమ్ముకొని మొసపోవద్దని ప్రభుత్వ కేంద్రాలను ధాన్యం అమ్మకానికి ఉపయోగించుకోవాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన మా దృష్టికి తీసుకోవచ్చిన ఎడల ఆ సమస్యను పరిష్కరించే దిశగా మేము ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ సర్పంచ్ నవీన్ రెడ్డి, మర్కెట్ కమిటి సీఈఓ గోపి,ముస్కేం జలంధర్ గౌడ్, వేముల లింబాద్రి, వద్దే రాంరెడ్డి, ప్రేమ్ సాగర్,ఆయా గ్రామల ఐపీకే సిబ్బంది బాపు రమేష్ గౌడ్, చంద రమేష్, పాకాళ్ళ సాయి,యువకులు పాల్గొన్నారు..

## మృతుని కుటుంబానికి పరామర్శ

భీమారం, ప్రభాతవార్త



భీమారం మండలంలోని వెంకట్ ట్రావ్ పేట్ గ్రామంలో బి ఆర్ ఎస్ నాయ కులు గాజుల శ్రీనివాస్ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యు లను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి, జగిత్యాల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ ఒద్దినేని హరి చరణ్ రావులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కథలా పూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, కథలా పూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్,బంగారు దీపక్, కట్ట శేఖర్., సీనియర్ నాయకులు., బొడ్డు మల్లయ్య, బద్ద మల్లారెడ్డి,సుధావేణి గంగాధర్, అల్లగొండ గంగాధర్,పాల్గొన్నారు

## భూ భారతి అవగాహన సదస్సు



**భీమారం, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుక వచ్చిన ధరణి పోర్టల్ స్థానం లో భూభారతి పైన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శుక్రవారం ఉదయం 10 గంటలకు భీమారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు గురువారం భీమారం తహశీల్దార్ గోలి రవి కిరణ్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిదులు, మండల రైతులు అందరు హాజరు కావాలని తహసీల్దార్ కోరారు.

## లిటిల్ జీనియస్ హైస్కూల్ ఎన్.సి.సి. విభాగాన్ని సందర్శించిన బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్



**కోరుట్ల, ప్రభాతవార్త** పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ లో ఎన్సిసి నేషనల్ క్యాడెట్ కాప్స్ ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసు కోబోతున్న సందర్భంలో ఎన్.సి.సి. 9వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఏ.జయంత, ఎన్.సి.సి. యూనిట్ ను బుధ వారం సంద ర్శించారు. ఈ సందర్భంగా క్యాడెట్ లతో మాట్లాడారు పెరేడ్స్ రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించి,క్లాసుల నిర్వహణ విధానాన్ని తెలుసు కున్నారు. ఎన్.సి.సి కి సంబంధించిన విషయాలను ప్యానెల్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ , హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ , ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద , ప్రీప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి ,స్కూల్ ఖర్ద్ ఆఫీసర్ మహేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మన ఊరు..మన పాఠశాల... మనందరి బాధ్యత

భీమారం, ప్రభాతవార్త

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున మన పిల్లలను మన పాఠశాలలో చేర్పిద్దాం



అనే నినాదంతో కరపత్రాలు ముద్రించి భీమారం మండల ఎంఈఓ యాళ్ళ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమిష్టి కృషి, సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థి సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్న మన ఊరి ప్రాథమిక పాఠశాలలోనే మీ పిల్లలందరినీ చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దుటకు మాకు అవకాశం కల్పించగలరని కోరుచున్నామన్నారు. ఎల్కెజి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని అలాగేఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత వర్క్ బుక్స్, రెండు జతల స్కూల్ యూనిఫాం, రుచికరమైన మధ్యాహ్న భోజనం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాళ్ళ మధుసూదన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దులూరి కస్తూరి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గుర్రాల హరికృష్ణ,లక్ష్మీనారాయణ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## బయో మైనింగ్, డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ మరియు డీ ఆర్ సి సి, డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ను కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఎ. మారుతి ప్రసాద్ పరిశీలించి, బయో మైనింగ్ జరుగు తున్న విధానాన్ని తెలుసుకొని వారికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. బయోమైనింగ్ ద్వారా డంపింగ్ యార్డ్ లోని చెత్తను ప్రాసెసింగ్ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.మారుతి ప్రసాద్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, బయో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మున్సిపల్ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, మున్సిపల్ కమీషనర్ తి. మారుతి ప్రసాద్ ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోనీ టిఫిన్ సెంటర్లు, ఇతర దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు సెంటర్ లో వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 12వేలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని సూచించారు. ఈ ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, జగదీష్ మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## జోగిన్ పల్లి లో బడి బాట

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మండలంలోని జోగినిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో విద్యతోపాటు విద్యార్థుల కు ఉచిత భోజనం తో పాటు ఉచిత పుస్తకాలు రెండు జతల స్కూల్ యూనిఫామ్ అందిస్తున్నామన్నారు. సమగ్ర అభివృద్ధి లో మన ఊరి ప్రాథమిక పాఠశాలలో మీ పిల్లలందరినీ చేర్పించి విద్యార్థుల సంఖ్య పెంచుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకై తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, కారోబార్ అంజయ్య, కార్యదర్శి హకీమ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐకేపీ సెర్ప్ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలంరూరల్ గ్రామాలలోని పొలాస గుల్లపేట ఐకేపీ సెర్ప్ కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు కేంద్రాల్లో వచ్చిన ధాన్యం వివరాలు తేమ శాతం రైతు నమోదు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది ధాన్యం కేంద్రంలో పోయగానే రైతులు తప్పనిసరిగా అరబెట్టుకుకోవాలని కుప్పగా ఉంచడం వల్ల రంగు మారే అవకాశం ఉంటుందని కాబట్టి కమిటీ సభ్యులు రైతులకు ఈ విషయం పై రెగ్యులర్ గా తెలియజేయాలని కొనుగోలు కి సంబంధించి సంబంధిత డాక్యుమెంట్లు ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ వ్యక్తి గత బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు తప్పనిసరిగా తీసుకొని టాబ్లో నమోదు చేయాలనీ మౌళిక సదుపాయాలు ఉండాలని ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయాలనీ కేంద్రం నిర్వాహకులకు సిబ్బంది కి సూచించడం జరిగినది డి ఆర్ డి వో రఘువరణ్ తహసీల్దార్ ఏ. శ్రీనివాస్, యం పి డి వో రమాదేవి, నాయబ్ తహసీల్దార్ కార్తీక రెడ్డి ,సివిల్ సప్లయ్ డి.టి. వర ప్రసాద్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎ పి యం వి. గంగాధం, జి పి సెక్రటరీలు రాఘవేంద్ర, నయిమోద్దీన్, సి సి లు రవీందర్,శ్రీనివాస్, నాయకులు నందయ్య వి వో ఎలు యమున మంజుల, జ్యోతి, గ్రామ సంఘ సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు

# పీఎం శ్రీ పాఠశాల కిచెన్ గార్డెన్ నుండి మధ్యాహ్న భోజనంకు కూరగాయలు పంపిణీ

బీర్పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం ఆధ్వర్యంలో పీఎం శ్రీ పథకంలో భాగంగా పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయడం జరిగింది, అందులో నీ వివిధ రకాల కూరగాయలు టమాట, వంకాయ, మిర్చి ,పాలకూర , తోటకూర, మిర్చి, ఉల్లి,మెంతి ,కొత్తిమిర మొక్కలను మరియు విత్తనాలను నాటి, కిచెన్ గార్డెన్ మొక్కల సంరక్షణ కొరకు చుట్టూ కంచె, వాటర్ పైపులను మరియు గ్రీన్ నెట్ ను అమర్చరు. పైపు కంపోస్ట్ మరియు వర్మి కంపోస్ట్ ఏర్పాటు ,సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తూ పండించిన కూరగాయలను బుధవారం రోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో తాజా పాలకూర, కొత్తిమీర ,మెంతి, కరివేపాకును వంట సిబ్బందికి అందజేయడం జరిగిందనీ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకములో భాగంగా పాఠశాల ఆవరణలో ఖాళీ స్థలములో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఒకవైపు పరిశుభ్రత పచ్చదనం మరొకవైపు ఈ వీఎస్ పాఠ్యాంశంలో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పౌష్టికాహారం ఆరోగ్యం పాఠ్యాం శానికి సంబంధించినవి ప్రత్యక్షంగా చూపిస్తూ విద్యార్థులకు అవగాహన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు ఎం. రమాదేవి ,భోగ నాగరాణి, బి. స్వరూప, బి .లలిత బి . మోనిక మరియు వంట సిబ్బంది మల్లవ్వ, లక్ష్మమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ఐకెపి, ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గురువారం రోజున ప్రారంభించారు. మండలంలోని కొడిమ్యాల, చెప్యాల ఐకెపి కొనుగోలు కేంద్రాలను, కొడిమ్యాల, నాచుపల్లి, రామకృష్ణాపూర్, పూడూర్ ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పరిపాలన కాలంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు వరి వేస్తే ఉరి అన్నారని కానీ ఈ మన ప్రజా ప్రభుత్వం లో సన్నవడ్లకు క్వింటాలకు 500 బోనసిస్తున్నామని గతంలో నియోజక వర్గంలో రైతులు పడ్డ కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక గుంట కూడా ఎండిపోకుండా సాగునీరు అందించామని ఎమ్మెల్యే సత్యం అన్నారు. అంతేకాకుండా ప్రధానంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ ఎటువంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, మాజీ సర్పంచ్ కొడిమ్యాల పిడుగు ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గాజుల అజయ్, ఎంపీడీవో స్వరూప, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐ, ఎంపీఓ, మండల వ్యవసాయ శాఖ అధికారిని జ్యోతి, ఇంచార్జ్ ఏపిఎం పద్మ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు కమిటీ మెంబర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం

## మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త:



జగిత్యాల నియోజక వర్గంలోని రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోఅఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్లిపూర్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి కి, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లీపూర్ అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డితో పాటు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, మండల ఇంచార్జి పై లెందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాయికల్ మండలం లో అల్లిపూర్ గ్రామం దిక్సూచి..గాంధీజీ దేశ స్వాతంత్రం కోసం అహింసాయుతంగా పోరాటమే కాంగ్రెస్ పార్టీ కి స్ఫూర్తిప్రజలకు కల్పించే హక్కులకు మూలం భారత రాజ్యాంగం.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించి, అభివృద్ధికి బాటలు వేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజక వర్గంలో 3500 ఇళ్ల నిర్మాణం కేటాయించామన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానం మాకు ఆదర్శం..రాహుల్ గాంధీ ప్రధాని గా చేద్దాం.. పార్టీ కార్యకర్తల హక్కుల రక్షణ కు కృషి చేద్దామన్నారు. .రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ..అల్లిపూర్ లో సబ్బండ వర్గాల సభ జగిత్యాల జిల్లా కు స్ఫూర్తిదా యకం..ప్రజాస్వామ్యం తో అన్ని వర్గాల హక్కులు సాధ్యం..భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్ల దానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలం.. జగిత్యాల జైత్రయాత్ర లో దున్నేవాడికే భూమి కావాలని నినదించారు.కార్యక్రమంలో గోపి రాజిరెడ్డి, గోపు మాధవి, గంగారెడ్డి, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, ధర రమేష్ బాబు, మసర్తి రమేష్, తలారి రాజేష్, వెంకట రెడ్డి, మ్యకల రమేష్, కొయ్యడ మహిపాల్, దూలూరి సాయి, తంగళ్ల రమేష్, బండ శంకర్, జున్ను రాజేందర్, భేతీ పూర్ణచందర్ రెడ్డి, గొంటి మొగిలి,రాధకిషన్, బీరం రాజేష్, గుండా మధు, నల్ల స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## సహకార అవగహన ర్యాలీ

రాయికల్ ప్రభాతవార్త:



అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అవగాహన ర్యాలీ ని గురువారం రోజున సంఘ నూతన కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు సహకార సంఘాలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమలను వివరించారు. కార్యక్రమంలో సహకార ఆడిట్ అధికారి సత్యనారాయణ, సహకార శాఖ నోడల్ అధికారి సాయికుమార్ గౌడ్, మరియు జిల్లా సహకార శాఖ సిబ్బంది, సంఘ ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి సంఘ డైరెక్టర్లు కుర్మ రాము, కైరం రమణ, కోల్ల నారాయణ, బోడ భూమరాజం, ఇంచార్జి సీఈఓ కటుకం జగదీశ్ సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బీర్పూర్ గ్రామంలో మరియు మోతి నగర్ గ్రామాల్లో సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రామచందర్ రావు అధ్యక్షతన బీర్పూర్ మండల ఎమ్మార్వో ముంతాజ్ బుద్దిన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గిరి ధావర్ రాహుల్, మరియు పాలకవర్గ సభ్యులు చిగురు రాములు,వంగపల్లి కృష్ణారావు, నర్మెట్ల సతీష్ ,మరియు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు కనీస మద్దతు ధర

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లోనే రైతులు ధాన్యం అమ్మి కనీస మద్దతు ధర పొందాలని దళారులకు అమ్మి మోసపోవద్దని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు గురువారం రోజున జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస అనంతారం లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అయన ప్రారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారుతహసీల్దార్ శ్రీనివాస్ యం.పి.డి.ఓ. రమాదేవి నాయబ్ తహసీల్దార్ కార్తీక రెడ్డి సివిల్ సప్లయ్ అధికారులు వరప్రసాద్ రాజేంద్ర ప్రసాద్ ఎపియం వి. గంగాధర్ సి.సి. లు రవీందర్ శ్రీనివాస్ నాయకులు నందయ్య జెలెందర్ వి.ఓ.ఏ. లు యమున మంజుల వి ఓ అధ్యక్షురాలు కవిత సిబ్బంది పలువురు రైతులు కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి

**రైతు భూములకు పూర్తి భరోసా**
**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రములోని రైతు వేదిక కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ధరణి పోర్టల్ స్థానంలో నూతనంగా భూ భారతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూ భారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. రైతులకు మేలు జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూ భారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు ప్రసాద్, రెవిన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈడీ వైఖరి పట్ల నిరసన

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడి వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ నాయకులు గురువారం పట్టణంలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ మాట్లాడారు. ప్రధాని మోదీ సిబిఐ, ఈడీలను తన జేబు సంస్థగా మార్చుకొని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పై కక్ష సాధింపులకు పాల్పడు తున్నారని మండిపడ్డారు. సోని యా గాంధీ, రాహుల్ గాంధీ లను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక బిజెపి ప్రభుత్వం కుట్ర కుతంత్రాలకు పాల్ప డుతోందని ధ్వజమెత్తారు. దర్యాప్తు సంస్థలను ఉపయోగిం చుకొని ప్రధాన ప్రతిపక్ష నేతల గొంతు నొక్కాలని ప్రయత్నించడం అప్రజా స్వామికమని, దీనిపై తాము న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్య క్షులు



జట్టిలింగం, సీనియర్ నాయకులు,వార్డ్‌కౌన్సిలర్ యామ రాజయ్య, నాయకులు ఎండి రైసోద్దిన్, మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ టౌన్ మాజీ ప్రెసిడెంట్ బర్ల వంశీ, జయరాజ్, పొన్నల ఎల్లేష్, రాజు, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యకరమైన జీవనశైలికి పోషకాహారం ముఖ్యం

**సీడీపీవో మణెమ్మ**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మహిళలు, బాలింతలు,పిల్లల ఆరోగ్యకరమైన జీవనశైలికి పోషకాహారం చాలా ఉపయోగకరమైనదని సీడీపీవో మణెమ్మ అన్నారు.పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇంది రానగర్, మండలంలోని కోనరావుపేట గ్రామాల్లో ఐసిడిఎస్,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురు వారం పోషకాహార ప్రాముఖ్యత,చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమంలో నిర్వహిం చారు.అనంతరం బరువు తక్కువ పిల్లలకు బాలామృతం ప్లస్ గురించి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. కొనరా వుపేట లో బాలామృతం, బాలామృతం ప్లస్, కొలతలు వివరించి, పెరటి తోటల ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని గర్భిణీ, బాలింతలకు అంగన్వాడీ సూపర్వైజర్ షమీన్ సుల్తానా వివరించారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్ ప్రతిభ,అంగన్వాడి టీచర్లు రమాదేవి, సుజాత, స్వప్న,విజయలక్ష్మి, ఏ ఎన్ ఎం సుజాత,ఆశాకార్యకర్తలు, గర్భిణీలు ,బాలింతలు ,తల్లులు, కిశోర బాలికలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఓదెల 2 సినిమా విడుదల పట్ల సంబరాలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన ప్రఖ్యాత సినీ దర్శకుడు సంపత్ నంది దర్శకత్వంలో నూతనంగా తెరకెక్కించిన ఓదెల,2 సినిమా విడుదలైన సందర్భంగా గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీరామా సినిమా థియేటర్ వద్ద ఆయన స్వగ్రామానికి చెందిన ఓదెల గ్రామస్తులు, అభిమానులు సందడి చేశారు. ఓదెల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు జరుకున్నారు అనంతరం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ తమ స్వగ్రామం పేరునే సినిమా పేరుగా పెట్టి హిట్ చిత్రాల దర్శకుడు సంపత్ నంది తమ ఊరికి ప్రపంచ చిత్రపటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, డాక్టర్ భీష్మ చారి ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఆకారపు సదానంద చారి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ తన సొంత ఖర్చులతో అభిమానులకు ఓదెల 2 సినిమాను చూపించారు. అలాగే సంపత్ నంది ఫ్యాన్స్ అధ్యక్షుడు గడిగొప్పుల సంతోష్ ఆధ్వర్యంలో అభిమానులతో కలిసి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శ్రీనివాస సినిమా థియేటర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో గడి గొప్పుల సంతోష్ తో పాటు డాక్టర్ కే సతీష్ అల్లం సతీష్ దాసరి కోటి మీనుగు సంతోష్ అజ్జు రవి శ్రీకాంత్ సమ్మయ్య తో పాటు అభిమానులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాలలో గురువారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి రాజ్యంగా పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ మాట్లాడుతు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వివరించారు. అందరికీ సమాన హక్కులు రాజ్యాంగం కల్పించిందని ప్రజలకు వివరించారు. కొన్ని పార్టీలు రాజకీయ మనుగడ కొరకు విధ్వంసాలు సృష్టిస్తున్నాయని అన్నారు. మహాత్ముడి స్ఫూర్తిగా మనుషలంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దేశెట్టి రాజారెడ్డి, పొనుకంటి వెంకట్, సుగుణాకర్ రావు, ఆనంద్, చిట్యాల భూమారెడ్డి, కాటిపల్లి రాజారెడ్డి, జిలేష్, మొండి కిరణ్, భూక్య లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రాజ్యాంగ ఫలితాలు అందిస్తాం

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు**

మల్లాపూర్,ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనల విధానాలతో దేశంలో పాటు రాష్ట్ర లో అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ నాయకులు పేద ప్రజల కోసం రాజ్యాంగం అమలు చేస్తున్న పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని సంగ్నె శ్రీరాంపూర్, పాతదమ్రాజ్ పెల్లి, కొత్తదామ్రాజ్ పెల్లి,వాల్గొండ గ్రామాలలో రాజ్యాంగం స్ఫూర్తిని నింపుతూ గురువారం ర్యాలీ నిర్వహించి ప్రమాణం చేయడం జరిగింది. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, నల్ల రాజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత, నరసయ్య, సిరిపురం రవీందర్, బండారి రమేష్, రాజేందర్, రమేష్, ఆనంద్ గౌడ్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ మ్రపురం గ్రామానికి చెందిన సంగేపు రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో శాస్త్ర చికిత్స తదుపరి గురు వారం రోజున సంగేపు రాజిరెడ్డి నివాసంలో వారిని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ వారి వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఒళ్ళెం మల్లేశం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంఘా నాయకులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలి

**పోడు భూముల అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలి.,**

*వీర్నపల్లి ప్రభాత వార్త /*




ప్రజా సంఘ నాయకులపై ఉన్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రజా సంఘ నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ అన్నారు ఎస్సి ఎస్టీ బిసి అగ్రవర్ణ నిరుపేదల పోడు భూముల పోరాటంలో అక్రమ కేసుల పాలైన ప్రజా సంఘా నాయకులు గురువారం రోజు జిల్లా కోర్టులో హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఉన్న కేసులను ప్రభుత్వాం వెంటనే ఎత్తివేయాలని, పోడు రైతులు, ప్రజా సంఘ నాయకులపైన ఉన్న అక్రమ కేసులను ఎత్తివేస్తూ అర్హులైన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తూ పేదల కొరకు ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న ప్రజా సంఘుల నాయకులపై అక్రమ కేసులు పెట్టించడం విడ్డురంగా ఉందాని ప్రజా సంఘా నాయకులు అన్నారు

## వరంగల్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



వరంగల్లో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రజితోత్సవ సభ పోస్టర్ గురువారం పట్టణంలోని తెలంగాణ భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీ ్రనారాయణ , మ్యాన రవి , బొల్లి రామ్మోహన్ , మున్సిపల్ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గర్జనపల్లిలో ఉపందుకున్న ఉపాధి పనులు

*వీర్నపల్లి ప్రభాత వార్త //*



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో ఎండ వేడిమి అధికంగా ఉన్నప్పటికీ ప్రజలు లెక్క చేయకుండా ప్రజలు ఉదయం 6 గంటల వరకే పనులకు హాజరు అవుతున్నారని పనులు నిర్వహించే చోట అన్ని వసతులు కల్పిస్తున్నామని ఫీల్డ్ అస్టెంట్ నాగారపు దేవేందర్ అన్నారు గురువారం రోజు మండలంలోని గర్జనపల్లి గ్రామంలో చేపట్టిన పనుల వద్ద ఫీల్డ్ అస్టెంట్ దేవేందర్ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణి చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పనులు చేసే చోట కూలీలకు అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు ఫాస్టయిడ్ కిట్, కూలీలు సేదతిరడానికి టెంట్, కూలీలకు త్రాగునీరు సరపోకపోతే మరిన్ని నీటిని సరఫరా చేస్తున్నామని కూలీలు ఉదయం తొందరగా వచ్చి తొందరగా పనులు పూర్తి చేసేల చూస్తున్నామని అన్నారు కార్యక్రమంలో సహాయ మేట్లు గుంటుకు తిరుపతి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

*వీర్నపల్లి ప్రభాత వార్త //*



మండలంలోని వన్ పల్లి గ్రామంలో గురువారం రోజు జరిగిన వివాహ వేడుకకు హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ రాజు నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు తిరుపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య ప్రకాష్ నాయక్, గర్జనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాకేష్ గౌడ్ నాయకులు జ్యోగినిపెల్లి మల్లేశం,రవి నాయక్,దేవేందర్ నాయక్, గణేష్ తదితరులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

# సిరిసిల్ల వార్త

## జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యకుడి పరామర్శ

*ఇల్లంతకుంట, ప్రభాత వార్త*



మ్తండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో రెండు రోజుల క్రితం మరణించిన గ్రామ తొలి సర్పంచ్ కేతిరెడ్డి రామిరెడ్డి కుటుంబాన్ని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి గురువారం పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.మొదటి సర్పంచ్ గా గ్రామానికి చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కంకణాల శ్రీనివాస్ రెడ్డి,కంది భాస్కర్ రెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి,వరుస కృష్ణ హరి, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి,మాజీ ఉపాధ్యక్షులు పాశం రాజేందర్ రెడ్డి, గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కరివేద రవీందర్ రెడ్డి,కార్యదర్శి కేతిరెడ్డి నారాయణరెడ్డి,కోశాధికారి కేతిరెడ్డి వెంకటరెడ్డి, కరివేద రమణారెడ్డి, కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, కరివేద రామచంద్రారెడ్డి, బాల్ రెడ్డి లు పాల్గొని సంతాపం ప్రకటించారు. అనంతరం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డిని గ్రామ రెడ్డి సంఘ సభ్యులు సన్మానించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*ఇల్లంతకుంట, ప్రభాతవా*



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలలో 200708 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన వి దా ్య ర్థులు గురువారం శేషాద్రి గార్డెన్స్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చ ేశా ం ు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా ప ల క రించ ుకుంటు, పాఠశాలలో గడిపిన తమ జ్ఞాపకాలను ఒకరితో ఒకరు ప ం చు కున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా గ డి ప ా రు .అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాతో స త ్క చారు. మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కా ర్య క్ర ్మ ం లో ఉపాధ్యాయులు సాన బాబు,చేరాల తిరుపతి,రాకం సు వ ్,న్యాకల ఐలయ్య,పూర్వ విద్యార్థులు నర ్ష ,రవ ్ష,వ ్నోజ ్, సం దీ ప్ ,ఇ ్ర మాన్,వెంకటేష్,తిరుపతి, బ ా ఉ వ ు, పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని ధర్నా

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

భువనగిరి మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఐటి జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు

# గంభీరావు పేటలో ప్రోటో కాల్

**కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల వాగ్వాదం!!**

**కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవం వద్ద నాయకుల తోపులాట ఉద్రిక్త!!**

**పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ**

*గంభీరావు పేట, ప్రభాతవార్త:*

ఫ్లెక్సీ వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో లేదని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులతో వాగ్వివాదానికి దిగారు. ఒకరినొకరు తోసుకొని చేయి చేసుకునే సంఘటన వరకు దారి తీసింది. గంభీరావుపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో గురువారము కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు రాగా అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫోటో ఎందుకు లేదని బిఆర్ఎస్ నాయకులు లింగం యాదవ్, పెద్దవేని వెంకటి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. అక్కడున్న ఫ్లెక్సీ ని తొలగించారు. ఇరు పార్టీ నాయకుల మధ్య మాట మాట పెరిగి వాగ్వాదానికి దిగారు. ఒకరినొకరు వ్యక్తిగత దూషణలు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. టిఆర్ఎస్ నాయకులు అసభ్య పదజాలం తో కూడిన మాట నోరు జారడంపై వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అదే పదజాలంతో ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బిఆర్ ఎస్ నాయకులు ఒకరినొకరు తోపుకునే పరిస్థితికి వెళ్ళింది. విషయం తెలుసుకున్న



స్థానిక ఎస్సై ప్రేమానందం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఉద్రిక్తతను నివారించారు. ఫ్లెక్సీ పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఇరు పార్టీల నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో పరస్పర ఫిర్యాదులు చేశారు. ముందస్తు ఎలాంటి ఉద్రిక్తత చోటు చేసుకోకుండా ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట్, వీర్నపల్లి ఎస్సైలు రమాకాంత్, ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు

## -- భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
## -- భూ భారతి చట్టం పై విస్తృత ప్రచారం
## -- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సందీప్ కుమార్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు, ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని, ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులు, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.... భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం - 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఈ నెల 17 నుంచి ఈ నెల 29 వ తేదీ వరకు ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వివరించారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పిల్ చేసుకోవచ్చుని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని స్పష్టం చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులను తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేస్తామని వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చుని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు, ఎన్ని రోజులలో పరిష్కరించాలి, అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని, దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పిఓటి, ఎల్టిఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా బదిలీ, బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహశీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్, న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టా సమర్పించాలని తెలిపారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహశీల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చుని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహశీల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని, లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, రాధాభాయ్, తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో భీమా జయశీల, ఏవో ప్రణీత, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## -- ఏఐఎస్ఎఫ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య, ఏకశీల, పలు కార్పొరేట్ పాఠశాలల్లో 2023 - 24 విద్యా సంవత్సరం ముగియక ముందే 2025 - 26 విద్యా సంవత్సరం అడ్మిషన్లు చేస్తున్నారని, పిఆర్ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని, ఈ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య, కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను కోరారు. శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని, గ్రామాల్లో తిరుగుతూ పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. మరికొన్ని పాఠశాలలు పెద్ద పెద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, ఇవన్నీ జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలకు సరైన గ్రౌండ్, ఇరుకు గదుల్లో పాఠాలు బోధిస్తున్నారని, ఇది ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో మండల విద్యాశాఖ కార్యాలయం ముట్టడిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్, ఉపాధ్యక్షులు కనకం సాగర్, కోశాధికారి విష్ణు, నాయకులు సందీప్, రాహుల్, మణి తదితరులు పాల్గొన్నారు.




# బిసి లకు ప్రత్యేకమైన అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి

## -- అతికం రాజశేఖర్ గౌడ్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బిసి లకు ప్రత్యేకమైన అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలను చట్టసభలలో బిల్లు తీసుకువచ్చి అమలు చేయాలని బిసి రాజ్యాధికార సమితి చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో బిసి



లకు ప్రత్యేకమైన అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు లేకపోవడం వల్ల రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బిసిలు రాజకీయంగా భవిష్యత్తులో ముందుకు వెళ్లాలంటే పెద్ద ఎత్తున చట్టసభలలో బిల్లు తీసుకువచ్చి బిసిలకు ప్రత్యేకమైన రాజకీయ అవకాశాలు కల్పించే విధంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి నామినేటెడ్ పోస్టులలో బిసిలకు సముచితమైన స్థానం ఇవ్వాలని పేర్కొన్నారు. గత కొన్ని ఏళ్లుగా బిసిలు రాజకీయంగా వెనుకబడి పోతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బిసిలకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడప కొటేష్ కుమార్, జిల్లా నాయకులు వెంకటేష్, మల్లేశం, వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న హుజురాబాద్ లో స్వచ్ఛ ఎగ్జిబిషన్

## -- కమిషనర్ సమ్మయ్య

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ఈనెల 19వ తేది శనివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో పర్యావరణ పరిరక్షణ, తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై స్వచ్ఛ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా పర్యావరణం పై ఎగ్జిబిషన్ లో విద్యార్థులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణం లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు, జమ్మికుంట కెవికె శాస్త్రవేత్తలు ఇందులో తమ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిడిఎంప శ్రీదేవి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తో పాటు పలువురు అతిథులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నూతన పరిసరాలతో విద్యార్థులకు పరిజ్ఞానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

విద్యార్థులు తమ పాఠశాల నుండి ఇతర ప్రాంతాలకు, పరిసరాలకు వెళ్ళినప్పుడు విద్యార్థులకు కొత్త పరిజ్ఞానం లభిస్తుందని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో, హుజురాబాద్ మండలం కందుగుల పాఠశాలలో ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా హుజురాబాద్, ఇప్పల నర్సింగాపూర్, కాట్రపల్లి, ఇందిరా నగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, బాలుర పాఠశాలకు, రంగాపూర్, పోతిరెడ్డిపేట పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలోని విద్యార్థులు ఒక దగ్గర చేరి ఆటపాటలతో కొత్త పరిజ్ఞానాన్ని నేర్చుకున్నారు. పల్లె ప్రకృతి వనం, ఏఐ, జన్యా, సైన్స్ లాబ్స్, కిచెన్ గార్డెన్ లను పరిశీలన చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.



# డిజిటల్ తరగతి గదులు ప్రారంభం

కరీంనగర్ టౌన్, (ప్రభాత వార్త):

కరీంనగర్ కాశ్మీర్ గడ్డ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా



విద్యాబోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మెళకువలతో పాఠాలను బోధించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

# అచీవర్స్ లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):

కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే గురువారం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ .సి. హెచ్ .పల్లవి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి విద్యార్థులు ప్రమోట్ అవుతున్న సందర్భంలో విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దీంతో విద్యార్థులు చదువు, ఇతర రంగాలలో ఆసక్తిని పెంపొందించుటకు దోహదపడుతుందని తెలియజేశారు..అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పల్లవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై ఆసక్తిని పెంపొందించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి సమాజంతో పాటు అభివృద్ధి చెందాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# పోచంపల్లిలో పశువులకు గాలికుంటు టీకాలు

మానకొండూర్, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు డాక్టర్ సుష్మిత, డాక్టర్ అరవింద రెడ్డి మాట్లాడుతూ.. పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పశువుల అనారోగ్యం పట్ల రైతులు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా టీకాలను వేస్తుందన్నారు. శుక్రవారం పచ్చునూరు గ్రామంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో ఆటపాటలతో విద్యాబోధ

## ఆరేండ్లలోపు పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, (ప్రభాత వార్త):

అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీల్లో చేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ ఎం డి కాలనీలోని





దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో ప్రతి నెలా ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందన్నారు. చిన్నారుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యేకంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని కోరారు. ఈ ప్రదర్శన శాలలో అంగన్వాడీల్లో బోధించే పరికరాలు, నెలవారీగా సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపిఓ పర్విన్ పాల్గొన్నారు.

# పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, (ప్రభాత వార్త):

ఇటీవల ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐ.యస్.టి.యస్.ఓ.) విజయవాడ వారు నిర్వహించిన ఒలంపియాడ్ పోటీలలో కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో 8మంది విద్యార్థు టాప్ 5 స్థానాలను కైవసం చేసుకున్నారు. అందులో భాగంగా



గణితంలో 6వ తరగతికి చెందిన టి. విరాట్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు ,7వ తరగతికి చెందిన ఎ. ఆశ్రిత్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు, తిలక్ ఇస్రాని జాతీయస్థాయిలో 3వ ర్యాంకు, 8వ తరగతికి చెందిన వెల్ది హర్షిని, సిరి రెడ్డి జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, ఆప్టిట్యూడ్ విభాగంలో 7వ తరగతికి చెందిన ఆశ్రిత్ జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, 8వ తరగతికి చెందిన జె. సాయి రిషిత్ జాతీయస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ తెలిపారు. వారితోపాటు 23 మంది విద్యార్థులు గణితము,ఆప్టిట్యూడ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత హెరిటేజ్ పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్.వి. రమణ, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్స్ ప్రదీప్ కుమార్, అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ 100 శాతం పూర్తి చేయాలి

## రెండో దశ ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి

## సమీక్షలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, (ప్రభాత వార్త):

జిల్లాలోని 15 మండలాల్లో పైలట్ గా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ100 శాతం పూర్తి చేయాలని, రెండో దఫా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష



నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 15 గ్రామాలలో 2027 మందికి ఇండ్లు మంజూరు చేశామన్నారు. 730 ఇండ్లకు మార్కింగ్ పూర్తయిందని తెలిపారు. 114 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాయని అన్నారు. మంజూరైన మొత్తం ఇండ్లకు మార్కింగ్ చేసి బేస్మెంట్ లెవెల్ వరకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులతో చర్చించి పనులు పూర్తిచేసేలా చూడాలని పేర్కొన్నారు. రెండవ దఫా ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ జాబితా తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిటిడిఓ పవన్ కుమార్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సభను విజయవంతం చేయాలి

శంకరపట్నం, (ప్రభాతవార్త):

మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్క్స్ అండ్ యూనియన్ మహాసభను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 21, 22 తేదీలలో హైదరాబాదులో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొజ్జ సోదానందం. మేకల పరమేష్ గోదారి లక్ష్మణ్ మరియు వజ్ర రమేష్ బొజ్జ శ్రీనివాస్ మరియు భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోళ్లలో.. ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదు..

**రైతులకు భరోసాగా నిలవాలి..**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

రైతులు ఆరుగాలం కష్టించి, పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా రైతులు నష్టపోకుండా వ్యవసాయ సహకార సంఘాల పరపతి ద్వారా, ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించడం ఆలస్యమైనప్పటికి రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర దక్కేవిధంగా ఏరోజుకు ఆరోజు కొనుగోళ్ల సాఫీగా కొనసాగించాలని, తూకాలలో వ్యత్యాసాలు ఉండరాదని, కొనుగోలు కేంద్రాలు రైతులకు భరోసాగా నిలవాలని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ప్రధాన వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్, ఆయన పాలకవర్గం, అధికారులు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలు అండగా నిలవాలన్నారు. రైతులు ఆర్థిక అవసరాల కోసం పంట పొలాల వద్ద, కల్లాల వద్ద దళారులను ఆశ్రయించి, తక్కువ ధరలకు అమ్ముకుని మోసపోకుడదని, ముక్కు మొఖం తెలియని దళారులకు వరిదాన్యం అమ్మరాదని కౌశిక్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి వరి దాన్యం మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో అప్పటి ప్రభుత్వం రైతులకు రైతు బంధు, రైతు భీమా, కనీస మద్దతు ధరలకు అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. జిల్లా అధికార యంత్రాంగం హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలో అన్ని వర్గాల రైతులకు కొనుగోలు కేంద్రాలు ఉండే విదంగా మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి వరిధాన్యాన్ని రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తామని, ఎలాంటి అవకతవకలు జరగకుండా, ఏరోజుకు ఆరోజు చర్యలు తీసుకుంటామని చైర్మన్ సంపత్ రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, తాజా మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, సోసైటి వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, తహసిల్దార్ రమేష్, మార్కెట్ సెక్రటరి ఆర్ మల్లేషం, వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్లు, సోసైటి డైరెక్టర్లు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కదలిరండి.. నాటి స్వర్ణయుగ పాలనను పున: రుద్దరించండి..

**కేసీఆర్ సభను విజయవంతం చేయండి.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపు..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

పరాయిపాలనలో అన్ని విధాల నష్టపోయిన తెలంగాణను కాపాడుకునేందుకు నాడు ప్రజలతో కలిసి, విరోచిత పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాటి 10 సంవత్సరాల స్వర్ణయుగ పాలనను తిరిగి పున:రుద్దరించవల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రజలపై, మనందరిపై ఉందని, ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఒక కథనాయకులై కదలిరావాలని, హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హుజురాబాద్ కేసి క్యాంపులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నాయకులు, ముఖ్య కార్యకర్తలు అశేశంగా తరలివచ్చిన వందలాది మందిని ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కష్టకాలంలో నాటి నుండి నేటి వరకు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు కేసిఆర్‌కు అండగా నిలిచారని, మీ ఋణం తీర్చుకుంటామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ బహిరంగ సభకు హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాల నుండి లక్ష మందికి పై చిలుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని ఎమ్మెల్యే చేతులెత్తి పార్టీ శ్రేణులకు అభివాదం చేసారు. ఎల్కతుర్తి బహిరంగ సభ గులాబి శ్రేణులతో జనసంద్రంగా మారాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టినప్పటి నుండి నేటి వరకు హుజురాబాద్ నియోజకవర్గం కంచుకోటగా నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు. రేపు జరగబోయే సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై హుజురాబాద్ సత్తా చాటాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తన పోరాటం ఆగదని కౌశిక్‌రెడ్డి ఉద్వేగంతో అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే తనపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టిన తన ప్రాణం పోయిన ప్రజలకు ఇచ్చిన హామీలన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేరవేర్చే వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15నెలల్లోనే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ముట్టకట్టుకున్నదన్నారు. రైతాంగం ప్రభుత్వ సహకారం లేక రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందిన ఉన్నారని, రేపు రాబోయే రోజుల్లో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకురాలు ఆకినపల్లి శీరిషలతో పాటు పలు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, బిఆర్ఎస్ నేతలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.



# ధర్మారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పఖ్వాడ ప్రారంభం..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ పక్షోత్సవాలు సూపర్ వైజర్ యం రమాదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. కేంద్రంలోని కిషోరా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఎనిమియా ద్వారా రక్తహీనత ఉన్న చిన్నారులను గుర్తించడం జరిగింది. మరికొంత మంది చిన్నారులకు అన్నప్రాసనం కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన ఐవైసిఎఫ్ పథకం గురించి, చిన్నారుల తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల వద్ద గర్బిణీ స్త్రీలకు మొదటి నెల నుండి డెలివరీ సమయం వరకు ప్రభుత్వ అందజేస్తున్న పౌష్టికాహారాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో హాజరైన తల్లిదండ్రులకు శుభ్రత, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న, ఏఎన్ఎం బిసి నాగరాజు, రోహిణిలతో పలువురు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.







# హుజురాబాద్‌లో.. పోటాపోటిగా సిఎంఆర్ చెక్కుల పంపిణీ..

**ఎమ్మెల్యే 63లక్షల రూపాయల చెక్కులు..**

**కాంగ్రెస్ నేత ప్రణవ్ 76లక్షల విలువ చేసే చెక్కుల పంపిణీ..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్‌కు చెందిన 63లక్షల విలువ గల చెక్కులను 47మందికి అందజేయగా, మరో పక్క హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడతల ప్రణవ్ 76లక్షల విలువ చేసే చెక్కులను 183 మంది లబ్దిదారులకు పంపిణీ చేసారు. వీరద్దరు పంపిణీ చేసిన చెక్కులు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేద కుటుంబాలలో ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఆసుపత్రుల పాలై నోటిలో గోలి వేసుకునే పరిస్థితి లేక అప్పులు చేసి, ఆసుపత్రుల్లో చికిత్స



పొందిన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ రూపంలో ఎంతోకొంత పేదలకు అందజేస్తునే ఉంది. ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ రాజకీయంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పలుమార్లు దుమారమే రేపింది. అయినప్పటికి నియోజకవర్గంలోని ప్రజల కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఒడితల ప్రణవ్ ప్రజలకు హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని నిరుపేద ప్రజలకు సహాకారం అందిస్తునే ఉన్నారు. ఈ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఇరువురు నాయకులు పోటిపడుతున్నారని నియోజకవర్గ ప్రజలు బాహటంగానే అభిప్రాయాలను వెల్లబుచ్చుతున్నారు. రాజకీయాలకు అతీతంగా అధికారంలో ఉన్న ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందించే గొప్ప సంక్షేమ కార్యక్రమం అయినప్పటికి కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని 13శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ లేని విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ప్రారంభం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయినిపల్లి మండలం దుండ్రాపల్లి, కోరేం, మల్కాపూర్, తడగొండ, రత్నంపేట, దేశాయిపల్లి, మన్వాడ, మల్లాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, నిమ్మ వినోద్ రెడ్డి, మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, జంగం అంజయ్య, మార్కెట్ కమిటి పాలకవర్గం, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కటింగులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

**త్వరలోనే కాలువల పూడుకతీత పనులు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఎలాంటి కటింగులు లేకుండా గతంలో మాదిరిగానే ధాన్యం కొనుగోలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని కొదురుపాక, నారాయణపూర్, చిన్నకల్వల గ్రామాలలో చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కటింగ్ లో లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని , ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు. ఈసారి కాలువ చివరి భూములకు సైతం నీళ్లు అందించినట్లు చెప్పారు. ప్రణాళికాబద్ధంగా ఎస్సారెస్పీ నీటిని వినియోగించడం వల్లే ఇది సాధ్యపడిందని చెప్పారు. రైతులు కూడా పూర్తిగా సహకరించారని తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మళ్ళీ సన్న వడ్లకు రూ. 500 చొప్పున బోనస్ అందించడం జరుగుతుందన్నారు. సీడ్ వడ్లకు, పంటలకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు కచ్చితంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో పొందుపరిచిన ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నకల్వల సింగల్ విండో సొసైటీ పరిధిలోని 9 గ్రామాల లోని 920 మంది రైతులకు కాంగ్రెస్ సర్కార్ అదనంగా అందిస్తున్న బోనస్ ద్వారా 2 కోట్ల 58 లక్షల 54 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో అధ్యక్షుడు దేవరనేని మోహన్ రావు, చిలుక సతీష్, సీఈవో రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ ఎంపీటీసీ పన్నాల రాములు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, రమేష్, కాంగ్రెస్ నాయకులు, మాధవ రావు, కొండల్ రావు, సాగర్ రావు, మేకల పోచాలు,రాజా గౌడ్, అభినయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి, తిరుపతి గౌడ్, అజయ్, లింగయ్య, ఎల్లయ్య, సింగిల్ విండో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

## అంతర్గాం జడ్పిహెచ్ఎస్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను, పాఠశాలలో టాయిలెట్స్, కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు కృషి చేయాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన పద్ధతులలో విద్యా బోధన జరగాలని, పాఠ్యాంశాలు సులువుగా అర్థం చేసుకునేలా వినూత్నంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని టాయిలెట్స్ రెగ్యులర్‌గా క్లీన్‌గా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నాగార్జున, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ ముందుండాలి

**-ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నలమాచు ప్రభాకర్**

**- కాలనీలో చలివేంద్రం ప్రారంభం**

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ ముందుండాలని ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నలమాచు ప్రభాకర్ అన్నారు. గురువారం సంతలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని, చలివేంద్రంలో మంచి నీటితో పాటు మజ్జిగను సైతం పంపిణీ చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు, హేమలత, మంథని, సెంటినరీ కాలనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, రావికంటి గుండయ్య, మంథని ఉపాధ్యక్షులు నాగరాజు, సంఘ సభ్యులు అల్లంకి లచ్చయ్య, సుబ్బారావు, తాటిపల్లి దేవయ్య, చిటుమల రాజేందర్, పైడ సతీష్, గుండా అశోక్, చిట్టుమల్ల అభిషేక్, అయితే సత్యనారాయణ, శ్రీనివాస్,



దొంతుల సురేష్, కోటి రావికంటి కిషన్, కైలాస సాంబమూర్తి, రావి కంటి లక్ష్మణ్, సత్యసాయి సేవా సమితి సభ్యులు కిష్టయ్య, మల్లయ్య, లక్ష్మీనారాయణ, అభిరాం, మంజుల, రజిత, లలిత తదితరులున్నారు.

## ఉప ముఖ్యమంత్రికి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి తన 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టిందని, ఒడిశా రాష్ట్రం అంగూల్ జిల్లాలో ఉన్న నైనీ బొగ్గు బ్లాక్‌ను రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఏప్రిల్ 16న వర్చువల్‌గా ప్రారంభించారని, ఈ ఘట్టం సంస్థ చరిత్రలో చారిత్రకమైన మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, సింగరేణిలో కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే రాష్ట్రానికి బయట బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం సంస్థ విస్తరణకు దోహదంగా నిలుస్తోందని అన్నారు. ఇది తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

## జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదగవచ్చు

**గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజని**

**అట్టహాసంగా గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో ఫేర్వెల్ డే సంబురాలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాల ఫేర్వెల్ డే వేడుకలను గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే దృష్టి పెట్ట కుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:




బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తుందని యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ, తాజా మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రికా కేసులో ఈడి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను చేర్చడాన్ని ఖండిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ రామగుండం నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నల్లబ్యాడ్జీ ధరించి, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈడి కాంగ్రెస్ అగ్రనేతలపై అక్రమ కేసులు నమోదు చేసి, ఛార్జ్ షీట్‌లో వారి పేర్లను చేర్చడాన్ని తీవ్రంగా ఖండిరచారు.

## గోదావరిఖనిలో కాంగ్రెస్ నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

టిపిసిసి పిలుపు మేరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో గురువారం నిరసన తెలిపారు. కాంగ్రెస్ రామగుండం నగర అధ్యక్షులు బొంతల రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి కుమార్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికా కేసులో ఈడి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను చేర్చడం దారుణమని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి కాంగ్రెస్‌పై దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. బిజెపి నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా బిజెపి తన వైఖరిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా నిరసన చేపడుతామని హెచ్చరించారు. అన్ని పత్రికలు నడిచిన విధంగానే నేషనల్ హెరాల్డ్ పత్రిక నడిచిందని, సామాజిక దృక్పథంతో జవహర్ లాల్ నెహ్రూ స్థాపించిన కొన్ని ఆర్థిక ఇబ్బందులతో పత్రిక మూతపడి చాలా సంవత్సరాలు అయిందని, బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, దీనిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య, ముస్తాఫా,పాతిపల్లి ఎల్లయ్య, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని, దీటి బాలరాజు, జాలి రాజమణి, బాల రాజ్ కుమార్, నాయిని ఓదెలు యాదవ్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, యుగంధర్, సింహాచలం, కొటం సతీష్, నజీముద్దీన్, కూడిదల శివ, ఉదయ్ రాజ్, దాసరి విజయ్, ఎండి.యాకూబ్, దూళికట్ట సతీష్, ఫజల్ బేగ్, ఘనముక్కుల తిరుపతి, గుంపుల తిరుపతి, గడ్డం శ్రీనివాస్, అనుమ సత్య నారాయణ, గుమ్మడి రవి, అల్లి శంకర్, మాలెం మధు, కనుకుంట్ల అశోక్, ఆడెపు రవి, మోహిత్ సన్నీ, శ్రీనివాస్, ఆరే శ్రీనివాస్, లావణ్య, మోబిన్, చొప్పరి శ్రీనివాస్, బాబు మియా, దొంతుల కిరణ్, ఎండి.గఫూర్, యాకుబ్, పూసాల శ్రీనివాస్, అనిల్, మహమ్మద్, హైమావతి, పద్మ, తమ్మెట సప్న తదితరులున్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, గురువారం ఆయన మల్యాల మండలం మల్యాల, నూకపల్లి, రామన్నపేట, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు, కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, మధుసూదన్ రావు, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, నక్క అనిల్, కంచర్ల లక్ష్మణ చారి, తాళ్ళ హరినాథ్, నాగులపేట సంజీవ్, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ మునిందర్ ,ఎంపీడీవో స్వాతి, ఏపిఎం రాజయ్య, మల్యాల పంచాయతీ ఈవో శ్రీకాంత్ పాల్గొన్నారు

## ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు బట్టలు పంపండి

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిగుమ్లాపూర్ ప్రాథమిక పాఠశాల లో కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు సార్వజనిక విద్యను అందించడానికి ఆంగ్ల మాధ్యమములుతరగతులు నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టి విద్యార్థుల స్ట్రీమ్ లైన్ అవ్వడానికి కోసం వారికి ఇటుక బట్టియజమాన్యాల సౌజన్యంతో ప్రతి విద్యార్థికి స్పోర్ట్స్ ట్రాక్ షూట్, రెండు టీ షర్టులు, వారికి టూత్ పేస్టు, టూత్ బ్రష్, కొబ్బరినూనె, నోట్ బుక్స్, సబ్బులు దువ్వెనలు, డ్రాయిం గ్ బుక్స్, కేయా న్సు, స్కెచ్ పెన్లను విద్యార్థులకు అందజేశారు. వీరికి తరగతులు ఎండాకాలం సెలవులు కూడా నిర్వహించబడతాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ దీక్షిత్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో గుమ్లాపూర్ ఉన్నతపాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం, సి ఆర్ పి లు వీరేశం అశోక్ లు పాల్గొన్నారు

## హేమోఫిలియా పై అవగాహన

### వైద్య అధికారి డాక్టర్..సుమన్

గంగాధర..ప్రభాతవా



గంగాధర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున ప్రపంచ హిమో ఫిలియా దినోత్సవం సందర్భంగా ప్రజలకు హిమ ఫీలియాపై అవగాహన సదస్సు నిర్వహించారు వైద్యాధికారి డాక్టర్ సుమన్ మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టడం ఆలస్యం అయితే జన్యు సంబంధ వ్యాధి హిమోఫిలియా అని వివరించాడు ఈ వ్యాధి పురుషులతో పాటు స్త్రీలకు కూడా రావచ్చని నెమ్మదిగా రక్తం గడ్డ కట్టాదాన్ని న గుర్తిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని సూచి0 చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## తక్కలపల్లిలో పౌష్టికాహార లోపం నివారణకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం తక్కలపల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం పౌష్టికాహార విలువలపై అంగన్వాడి సూపర్వైజర్ పవిత్ర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయా కేంద్రాల పరిధిలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు, బాలింతలు, గర్భిణీలు పోషకాహారం లోపం లేకుండా పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు వినియోగంపై వివరించారు, కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ కటకం రజిత, మమత, బాబాయి తో పాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## దాతల సహకారంతో వర్క్ సైట్ విద్యార్థులకు టీ షర్ట్స్, ప్లేట్స్ పంపిణీ

గంగాధర.. ప్రభాత వా



గ్తంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్క్ సైట్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో ఇటుక బట్టీల యాజమాన్యాల సహాయంతో గురువారం రోజున 48 మంది విద్యార్థులకు రెండు జతల ట్రాక్ సూట్స్ టీ షర్ట్స్ బ్లేజర్ లను మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా లయన్ క్లబ్ ఆఫ్ బాలాజీ నగర్ కరీంనగర్ వారిసంస్థ తరుపున ప్రాథమిక పాఠశాల మరియు వర్క్ సైట్ విద్యార్థులకు మొత్తం 83 మందికి ప్లేటు గ్లాసు వాటర్ బాటిల్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శశికాంత్ రెడ్డి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ , క్లస్టర్ సిఆర్పి మధు, వీవీలు, ఇటుక బట్టీల యజమానులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు సభ్యులు మహిపాల్ రెడ్డి మల్లారెడ్డి లు పాల్గొన్నారు.

## ఏకాగ్రత ఉంటే విద్యారంగంలో రాణిస్తారు

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్

చొప్పదండి. ప్రభాతవార్త

,విద్యార్థులు ఏకాగ్రత ఉంటేనే విద్యా రంగంలో రాణిస్తారని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఒడ్నాలస్వప్న అధ్యక్షతన నిర్వహించిన పాఠశాల ద్వితీయ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలోనే ఏకాగ్రతతో విద్యాభ్యాసం కొనసాగిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు ప్రాథమిక దశ విద్యార్థికి కీలకమైనదని ఒక ఇంటి నిర్మాణానికి పునాది ఎలాంటిదో ఈ ప్రాథమిక దశ కూడా విద్యార్థి జీవితానికి అలాంటి దాని అన్నారు విద్యార్థులు విద్యుత్ తో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు సామాజిక సేవ దృక్పథాన్ని కూడా అలవర్చుకోవాలని సూచించారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి చిన్నారులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు సాంప్రదాయపద్ధంగా సంస్కృతికి నిలువుటద్దంగా నిలిచాయి అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎలిగేటి సంజీవ్ పొన్నాల మహేందర్ ఒడ్నాల నవీన్ కుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# చొప్పదండి వార్త



## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు

చొప్పదండి ప్రభాతవార్త,




విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ ఎస్ఐ మామిడాల సురేందర్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని షెడ్యూల్ కులాల సమీకృత వసతి గృహంలోని విద్యార్థులకు డ్రగ్స్ ఆన్లైన్ గేమ్స్ సైబర్ నేరాలు గంజాయి పట్ల అవగాహన తదిత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని అన్నారు విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు డ్రగ్స్ సేవిస్తే అనారోగ్యం సిద్ధిస్తుందని దీనివల్ల మానసిక రుగ్మతలు చోటు చేసుకుంటారని అన్నారు ఈ మధ్యకాలంలో యువత ఆన్లైన్ బెట్టింగులు గేములు ఆడుతూ ఆర్థిక ఇబ్బందులకు పాల్పడుతూ ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు సూచించిన మేరకు ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని విద్యారంగంలో రాణించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గుర్తింపు తేవాలని సూచించారు చెడు స్నేహాలను దూరంగా పెట్టాలని సూచించారు విద్యారంగంలో రాణించి ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గంజాయి స్వాధీనం చేసుకున్న గంగాధర ఎస్ఐ.వంశీకృష్ణ

గ్ణంగాధర.. ప్రభాత వా



గ్తంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామ శివారు లో ఉన్న రైస్ మిల్లులో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేష్ అనే వ్యక్తి వద్ద గంజాయి ఉందని సమాచారం తెలుసుకున్న గంగాధర ఎస్సై వంశీ కృష్ణ గురువారం సాయంత్రం అక్కడికి వెళ్లి అతని దగ్గర నుండి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొనీ నిందితుని అరెస్ట్ చేసి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి.వంశీ కృష్ణ తెలిపారు.

## నిరుపేద విద్యార్థికి వార్షిక ఫీజు చెల్లించిన విద్యా ఫౌండేషన్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలో గీర్వాణి విద్యాలయంలోని పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో తండ్రిని కోల్పోయిన, తల్లికి దూరమైన మారం పెల్లి విశ్వక్ సేన అనే విద్యార్థికి విద్యా ఫౌండేషన్ వార్షిక ఫీజు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ మా పాఠశాలలోని విద్యార్థికి ఇలాంటి సహాయమును అందించి, మేమే చదివిస్తామని భరోసా కల్పిస్తున్నందుకు, విద్యా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు విద్యా ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు

# అనుమతుల పేర రోడ్డు నిర్మాణం పనులకు అటవీ శాఖ అడ్డంకి

- 500 మీటర్ల మేర నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం
- వాహనదారులకు ఇక్కట్లు

కొనరావుపేట, ప్రభాతవార్త.



అనుమతుల పేర తారు రోడ్డు నిర్మాణం

పనులకు అటవీ శాఖ అడ్డంకిగా నిలిచింది. దీంతో సుమారు 500 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం పనులు నిలిచిపోయాయి. కొనరావుపేట మండలం శివంగలపల్లిలో తారు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. శివంగలపల్లి నుంచి ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామాల మధ్య సుమారు 8.5 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులు రూ.368.30లక్షలు మంజూరు అయ్యాయి. కాంట్రాక్టర్ పనులు 2021లో చేపట్టి అక్కపల్లి శివారు వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణంను నాలుగేళ్ల క్రితమే పూర్తి చేసి, మిగిలిన పనులను సిరిసిల్ల నియోజక వర్గం వరకు పనులు చేసి మిగతాది వదిలేశారు. దీంతో గ్రామస్తులు, వాహనదారులు పలు మార్లు పాలకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎట్టకేలకు పనులు ప్రారంభం కాగా, అటవీ శాఖ అధికారులు తారు రోడ్డు నిర్మాణం పనులను మధ్యలో నిలిపివేశారు. సుమారు 500 మీటర్ల వరకు అటవీ భూమి ఉందని, ఇందులో తారు రోడ్డు వేయవద్దని కాంట్రా క్టర్‌కు అటవీ శాఖారులు చెప్పగా, అటు ఇటు తారు పోసి మధ్యలో రోడ్డు నిర్మాణం పనులు నిలిపివేశాడు. రోడ్డుకు అటవీ శాఖ అనుమతుల పేరిట నిర్మాణ పనులకు అభ్యంతరాలు లెపడంతో పనులు నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. దీనిపై ప్రభుత్వ విప ఆది శ్రీనివాస్ చొరవ చూపి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కరించి, తారు రోడ్డు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాజన్న ఆలయంలో దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, విటిడిఎ వైస్ చైర్మన్, సిఈఓ కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈవో వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాజన్న ఆలయం, పార్కింగ్, ఆలయ పరిసరాలు పరిశీలించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి, విస్తరణపై ఆర్కిటెక్స్, స్థపతులు సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి



దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, విటిడిఎ వైస్ చైర్మన్, సిఈఓ కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీక్ష సమావేశం నిర్వహించారు.

# నేరాల నియంత్రణకు గ్రామ కమిటీలు

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్
- కనగర్తిలో న్యాయ విజ్ఞాన సదస్సు

కొనరావుపేట, ప్రభాతవార్త.

గ్రామాల్లో నేరాల నియంత్రణకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. కొనరావుపేట మండలం కనగర్తిలో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజర మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి కేసుల్లో ఇరుక్కోకుండా ఉండాలని, ఒక్కసారి ఏదైనా కేసులో ఇరికితే ఎప్పుడూ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, అది ప్రతీ ఒక్కరి బాధ్యతని, బాల్య వివాహాలతో చేసుకున్న వారికి ఆరోగ్య సమస్యలు, వివాహం చేయించి, ప్రోత్సహించిన వారికి రెండేళ్ల జైలు, జరిమానా ఉంటుందని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఉచిత న్యాయ సేవా కేంద్రం ఉందని, నిరుపేదలు సహా యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు




భాస్కర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాస రావు, న్యాయవాదులు విజయ్, గుర్రం ఆంజనేయులు, బడే క్రాంతికుమార్, సింగల్ విండో వైస్ చైర్మన్ భూం రెడ్డి, కార్యదర్శి కవితా రెడ్డి, మాజీ సర్పంచ్ బాపు రెడ్డి, ఉప సర్పంచ్ దేవరాజు, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎల్ల రాంరెడ్డి తదితరులున్నారు.

# ఛలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 27న తలపెట్టిన ఛలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుగుతూ బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు గురువారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు, వేములవాడ నియోజక వర్గం నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, ప్రతి ఒక్కరూ భారీ సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి క్రాంతి కుమార్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, మల్యాల దేవయ్య, మాజీ కౌన్సెలర్లు విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, సిరిగిరి చందు, నాయకులు రామతీర్థపు రాజు, నీలం శేఖర్, కొండ కనకయ్య, శ్రీకాంత్ గౌడ్, మ్యాకల రవి, మంతెన సంతోష్, ఈర్లపల్లి రాజు, గోపు పరశురాములు, కృపాల్, ఇస్మాయిల్, కమలాకర్ రెడ్డి, పోతు అనిల్, పర్వేజ్ తదితరులున్నారు.

# ఇందిరా గిరి సోలార్ జల వికాస్ గిరిజనులకు లాభదాయకం

- లంబాడిలా ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోత్ నరేష్

కొనరావుపేట, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా గిరి సోలార్ జల వికాస్ పథకం గిరిజనులకు లాభదాయకమని లంబాడిలా ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోత్ నరేష్ నాయక్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికై చేపట్టిన ఇందిరా గిరి సోలార్ జల వికాస్ పథకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులకు ఈ పథకం కింద జియోలాజికల్ సర్వే చేయించి బోరు వేయించి, వాటికి సోలార్ మోటార్లు బిగించి రైతులకు జీవనోపాధి కల్పించేందుకు పథకాన్ని రెండు జిల్లాలలో ఆదిలాబాద్, కొత్తగూడెంలో పైలట్ ప్రాజెక్ట్‌గా మొదలు పెట్టారని, ఈ పథకానికి గాను సుమారు



12,500 కోట్ల రూపాయలు కేటాయించినట్లు డిప్యూటీ సిఎం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రాజు నాయక్, అజ్మీరా అమృత్ లాల్, దేశాయ్, అజ్మీరా మదన్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ప్రభుత్వ పథకాల అమలుపై కిష్టంపేటలో కళా ప్రదర్శన

చందుర్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల అమలుపై చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో గురువారం కళాకారులు కళా ప్రదర్శన ఇచ్చారు. ఎండ తీవ్రత, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆట, పాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు, సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నర్సింగాపూర్ పాఠశాలలో వార్షికోత్సవం

చందుర్తి-ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అదునాతనమైన బోధన పద్ధతులతో పిల్లల భవిష్యత్తుకు పునాది వేయడం జరుగుతుందన్నారు. ఆటపాటలతో పాటు చక్కటి క్రమశిక్షణతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శన పలువురుని ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత,కర్ర శ్రీధర్,బానోతు రాజు, సంపతి రమేష్, ప్రణవి, లాస్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని గురువారం నిర్వహిం చారు. సూపర్ వైజర్ గంగ లక్ష్మి గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి, ముర్రుపాలు, తల్లి పాల ప్రాముఖ్యత గురించి, పెరుగుదల పర్యవేక్షణ గురించి అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, అంగన్‌వాడీ స్కూల్‌కు వచ్చే పిల్లలకు ప్రీ స్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాధిక, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, కనకలక్ష్మి, వెంకట రమణ దేవి, ఆశాలు బాబాయ్, రమణ, అంగన్‌వాడీ, ఆయాలు పోషవ్వ, ఉమా తదితరులున్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో మంథని మండలం ఎక్లాస్ పూర్, గంగాపురిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించగా, ఖానాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, శ్రీపాదకాలనీలో డైరెక్టర్ దాసరి లక్ష్మీ, అంగులూర్ కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. సన్నచిన్నకారు రైతులను ఆదుకు నేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందని అన్నారు.అంతేగాకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందరు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని తూకం వేయించి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే వెనువెంటనే ట్యాబ్ లో ధాన్యం వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గత సీజన్ లో మాదిరిగానే ఈ సీజన్ లో కూడా సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ కు 2 నుంచి 4కిలోల తరుగు తీసేవారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజబాబు, కొత్త శ్రీనివాస్, దేవళ్ళ విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమసురేష్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మూల పురుషోత్తం రెడ్డి, అజీంఖాన్, కుడుదుల వెంకన్న, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, బూడిద శంకర్, ఊట్ల అనిల్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, ఆర్ల నారాయణ, దొరగొర్ల శ్రీనివాస్, సేమంతుల ఓదెలు, బాస అశోక్, పుట్ట శంకరయ్య, సెంటరి రాజు, ఎరుకల రమేష్, నామని సుగుణ, లైసెట్టి రాజు, ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్, కొట్టె రమేష్, సహకార శాఖ మానిటరింగ్ అధికారి పి. సురేందర్ రెడ్డి, సంకార్యదర్శి మామిదాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి

**బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బిజెపితో ని దేశ అభివృద్ధి చెందుతుందని ,పార్టీ బలోపే తా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనినిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ప్రమాణ స్వీకారానికి ధన్పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. జగిత్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు కేంద్ర పథకాలను బిజెపి కార్యకర్తలు సైనికుల వలె ప్రజలకు తెలియజేయాలని బిజెపి బలోపేతానికి ఐక్యమత్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు గారు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నాయకులు డాక్టర్ రఘు, కన్నం అంజయ్య, వివిధ మండల శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీపై పోలీస్ కళాబృందంచే అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రామగుండం కమిషనరేట్ పోలీస్ కళాబృందంచే ట్రాఫిక్ రూల్స్ పై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ వద్ద రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగు అనర్థాలు, సీటు బెల్టు ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం తదితర అంశాలపై చక్కటి సన్నివేశం, పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సై రవికాంత్లు హాజరై మాట్లాడుతూ సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, హెల్మెట్ అవశ్యకతను తెలియజేశారు. బస్ లలో ప్రయాణం చేసేటపుడు కిటికీల నుంచి చేతులు బయట పెట్టరాదని, లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. సిగ్నల్స్ ను చూసి రోడ్డు దాటాలని, వాహనం నడిపేటపుడు సెల్ఫోన్ లో మాట్లాడవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. కళాబృందం ప్రదర్శించిన సన్నివేశాలు పలువురిని



# దేహదానానికి అంగీకరించిన దంపతులు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన రేగుల సదానందం సువర్ణ దంపతుల 25వ వివాహ మహోత్సవ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారి,జిల్లా అధ్యక్షులు ఆరెల్లి రాజమోళి వారు శరీర అవయవ దానంపై అవగాహన కల్పించగా రేగుల సదానందం సువర్ణ దంపతులు ఇద్దరు కుటుంబ సభ్యులతో వివారించి దేహదానానికి అంగీకరించినారు ఈ సందర్భంగా వారికి అంగీకార పత్రాన్ని అందజేసినారు ఈ సందర్భంగా దేహదానానికి అంగీకరించిన ఆ దంపతులకు అలాగే కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కే సతీష్ తదితరులు పాల్గొన్నారు

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పశు వైద్యాధికారి ఝాన్సీ**

ప్రభాత వార్త ఎలిగేడు:



ప్రభుత్వం పశువులకు గేదెలకు గాలికుంటు వ్యాధులు రాకుండా ఉచితంగా టీకాలను అందిస్తుందని రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఎలిగేడు పశు వైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. గురువారం ఎలిగేడు మండలం ముప్పిడి తోట గ్రామంలో 82 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు ఏప్రిల్ 17 నుండి మే 14 వరకు అన్ని గ్రామాల్లో టీకాలు వేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సర్జన్ శంకర్లతోపాటు రైతులు పాల్గొన్నారు

# మంథని వార్త

## తహసిల్దార్ కు మీ సేవ యజమాన్యులు సన్మానం

మంథని ప్రభాతవార్త:



రామగుండం తహసిల్దార్ గా పనిచేస్తూ ఇటీవల బదిలీ పై వచ్చి మంథని తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామిని మీసేవ నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షుడు అట్లెం రాజు ఆధ్వర్యంలో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గురువారం మంథని తాసిల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ మీసేవ ఆపరేటర్లు ప్రయాక్రరావు చంద్ర శేఖర్(శ్యామ్), పుప్పాల సతీష్, బండారి రమేష్, పార్వవేన సతీష్, మేడి వెంకటేశ్వర్లు, మేడి జగన్, కాయితోజు సాయి కిరణ్ లు పాల్గొన్నారు.

## మంథనిలో సర్వేపల్లి జయంతి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ 50 వ వర్ధంతి కార్యక్రమాన్ని మంథని లో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బాలికల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్ దేవళ్ల విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు యకూబ్, బాబు టిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకరయ్య, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత పట్ల అవగాహన

సిడిపిఓ వీరలక్ష్మి

గొల్లపల్లి ప్రభాతవార్త :

పోషణ పక్షంలో భాగంగా మండలంలోని వెంగళపూర్ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యం లో రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి హాజరయ్యారు వారు మాట్లాడుతూ స్థానికంగా అందుబాటులో ఉండే ఆకుకూరలు, పండ్లు, గుడ్లు,చిరుధాన్యాలు తినడం వలన తల్లులు లో రక్తహీనత తగ్గుతుందని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ సామల రాజేశం 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరోజన ,ఆశ వర్కర్ మంజుల తల్లులు, పిల్లలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పోషక మాసం కార్యక్రమం నిర్వహణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల రూరల్ గ్రామం జాబితాపూర్ లో అంగన్వాడి కేంద్రంలో 3వ సెంటర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగిత్యాల సూపర్వైజర్ రాజేశ్వరి ఆదేశాల మేరకు టీచర్స్ ఉమారాణి స్వరూప రాణి కళావతి గంగ జమున ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు జాతీయ పోషణ మాసం సందర్భంగా ఏప్రిల్ 8 నుండి 22 వరకు ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలను ఆహ్వానించి వారి బరువు ఎత్తులు చూసి ఆరోగ్య స్థితిని గూర్చి అవగాహన కల్పించారు

# భౌతిక దాడులతో బీజేపీని అడ్డుకోలేరు

-దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి
-మాజీ ఎమ్మెల్యే,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

గొల్లపల్లి ప్రభాతవార్త :



భౌతిక దాడులతో బీజేపీ నాయకులకు,బీజేపీ కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను అడ్డుకోలేరని మాజీ ఎమ్మెల్యే బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గొల్లపెల్లి బిజెపి మండల అధ్యక్షుడు కట్ట మహేష్ ఇంటిపై దాడి చేసి కార్యకర్తలు కళ్యాణ్, వెంకటేష్ మరియు మహిళలపై కాంగ్రెస్ నాయకులు గత ఆదివారం దాడి చేయగా వారిని మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించారు. జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విలేఖరుల సమావేశం లో వారు మాట్లాడుతూ బిజెపి నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళుతున్న నాయకులపై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు రాజకీయాలలో ఆరోపణలకు ప్రతి ఆరోపణలు చేయాలి కానీ భౌతిక దాడులకు దిగడం అంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫ్యాక్షనిజాన్ని పెంపొందిస్తున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బాధ్యత అని కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని భౌతిక దాడులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుంది దానిని హరించే శక్తి ఎవరికీ లేదన్నారు చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిని పోలీసులు కఠినంగా శిక్షి ంచాలన్నారు దాడి చేసిన వారిని అరెస్టు చేయడంలో జాప్యం జరిగితే తదుపరి కార్యాచరణ రూపొందించి ముందుకెళ తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ ఇంఛార్జి కన్నం అంజన్న, అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, పెద్దపల్లి పార్లమెంట్ మాజీ కన్వీనర్ తాడ్వాయి రాంగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మెడవేని శ్రీనివాస్, కస్తూరి మురళీ, తీగల సతీష్ రెడ్డి ,సింహాచలం సత్యం, వివిధ మండలాల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, రావు హనుంతరావు, గుంత సంతోష్, సందవేని లక్ష్మణ్, కొక్కుల బాలకృష్ణ,బీజేవైయం మండల అధ్యక్షులు లక్కుల వెంకటేష్, శేఖర్ , దూ న ప్రశాంత్ ,తిరుపతి గౌడ్, సత్యం, పోచమల్లు, రామ్ రెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ధర్మపురి వార్త

## ప్రజా ప్రభుత్వంపైనే నిరుద్యోగ యువత ఆశలు

ఎండపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువత నుండి భారీ స్పందన వచ్చింది.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువత నుండి ప్రభుత్వం (అంతర్జాలం) అన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించగా మండల వ్యాప్తంగా యువత ఉత్సాహంగా దరఖాస్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ఏప్రిల్ 14 తో చివరి గడువు ముగిసే సమయానికి మండల వ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన నిరుద్యోగ ఆశావాహుల నుండి భారీగా దరఖాస్తులు వచ్చాయని ఇన్చార్జి ఎంపిడిఓ యు నరేష్ కుమార్ తెలిపారు.మండల వ్యాప్తంగా బీసీలు 1078, ఈబీసీ 37, ఎస్సీ,629 ఎస్టీ 09, ముస్లిం మైనార్టీలు 18, క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించి 01,మొత్తంగా 1772 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఏదేమైనా యువత నుండి భారీ స్పందన రావడం ప్రజా ప్రభుత్వం పై నమ్మకం పెంచేలా ఉందని ఇది ఆహ్వానించదగ్గ పరిణామమే అయినా ప్రభుత్వం పెద్ద సంఖ్యలో ఉపాధి యూనిట్లు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని యువత కోరుతున్నారు

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛతా పరిశుభ్రత కార్యక్రమం

ఎండపల్లి, ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో మండల బిజెపి అధ్యక్షుడు రావు హనుమంతరావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శ్రమదానం చేస్తూ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛత పరిశుభ్రతకి కార్యక్రమం ద్వారా మేము సంతోషంగా ఉన్నాము, పరిశుభ్రమైన, పచ్చని, అలాగే ప్లాస్టిక్ రహిత భారతదేశాన్ని సృష్టించడంలో మా పాత్ర మేము పోషిస్తూ, పరిశుభ్రమైన పరిసరాలు రోగాలను నివారించడంలో సహాయపడతాయనీ, ప్రజలు కూడా మీ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచండి పచ్చగా జీవించండి అని అన్నారు, ఈ సందర్భంగా వేసవిలో పాటించాలిసిన ఆరోగ్య సూత్రాల గురించి డాక్టర్ వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావు హన్మంత రావు, మండల ఉపాధ్యక్షులు అల్లంల సంజీవ్ మరియు గోపనవేని గంగావలం, బిజెవైఎమ్ మండల అధ్యక్షులు జక్కుల సాగర్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు ముచ్చర్ల రాజు, మండల కార్యదర్శి మామిడిపెల్లి రమేష్, నాయకులు ఎలేటి భాస్కర్ రెడ్డి కార్యకర్తలు కొడిపుంజుల రమేష్ , రాజరపు అంజి పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :

మహిళా సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్,ఫాక్స్ చైర్మన్ గందే మాధవ రావు ప్రారంభించారు.ఐకెపి ఆధ్వర్యంలో బొంకూరు, వెనుగుమట్ల, శంకర్రావుపేట, వెంగళాపూర్, చందోలి ఫాక్స్ ఆధ్వర్యంలో చందోలి, లోత్తునూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ,ఫాక్స్ చైర్మన్ లు ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర అందించిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మాలని కోరారు రైతులకు ఇబ్బందులు కలగకుండా గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ,ఫాక్స్ వైస్ చైర్మన్ లు పురపాటి రాజిరెడ్డి,రెవెల్ల సత్తయ్య, ఏపీఎం త్రివేణి ,మాజీ సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి లక్ష్మి గంగారెడ్డి,మహేష్,సుద్దాల శేఖర్, రమేష్,చందోలి ఫ్యాక్స్ డైరెక్టర్లు రమేష్, వెంకన్న, సత్తయ్య, సత్తవ్వ,వెంకటేష్, హనుమంత రెడ్డి, తిరుపతి, రాజయ్య, లావణ్య, మోనిక, మార్కెట్ డైరెక్టర్లు, సీసీలు, వివో ఏలు,గ్రామ సంఘం సభ్యులు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు



## సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలి

జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా. జైపాల్ రెడ్డి

ధర్మపురి,ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేందుకు కృషి చేయాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే వైద్యులు,సిబ్బందితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి మండలం తో పాటు చుట్టుపక్కనగల మండలాల్లోని వివిధ గ్రామాలలోని గర్భవతులకు సాధారణ ప్రసూతిలపై అవగాహన కల్పించాలని ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఆదేశించారు. మహిళలు గర్భవతులు ఆయననుండి మొదలుకొని ప్రసూతి అయ్యేవరకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.సాధారణ ప్రసూతి లపై నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవి, డిసిహెచ్ డాక్టర్ రామకృష్ణ, హెచ్ ఈ ఓ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ కరపత్రాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో జరిగే గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ కరపత్రాన్ని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ ,23 వార్డు కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరు ముఖ పవన్, పల్లికొండ ప్రవీణ్ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి,గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట రాజారాంపల్లి గ్రామాలలో (సెర్ప్) ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని,ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులకు అండగా ఉంటారని,రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని,తద్వారా రైతు ఆర్థికంగా ఎదగాలని, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తుందని, పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్,ఏఎంసి వైస్ చైర్మన్ డైరెక్టర్లు పిఎసిఎస్ చైర్మన్ పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, ఏపీఎం చంద్రకళ,తిరుపతి, సతీష్,గంగారాం, సీసీ లు,వివో ఏలు, కమిటీ సభ్యులు ,రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

## రక్తహీనత పోషకాహారాలపై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమాలలో భాగంగా ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో తల్లులకు, కిశోర బాలికలకు రక్తహీనత లోపం వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ అరవింద, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి, సిహెచ్ఓ శిరీష, ఎఎన్ఎం సంధ్యారాణి, అంగన్వాడి టీచర్లు సురేఖ, స్నేహలత, వసంత, పుష్పలత, పద్మ, ఆశా కార్యకర్తలు పుష్పలత, శారద, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలను కాలనీలోని తెలంగాణ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌కు జన్మదిన శుభా కాంక్షలు తెలిపి, పూలమాలలు వేసి కేక్ కట్ చేయించారు. దుర్గాప్రసాద్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తనపై ప్రేమానురాగాలు చూపిస్తూ జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మాజీ కార్పొరేటర్, ఐఎన్టియుసి ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు బాదావత్ శంకర్ నాయక్, దశరథం గౌడ్, దేవునపల్లి చక్రపాణి, ఆకుల రాజిరెడ్డి, హరిహర నాయక్, కసిగారం తిరుపతి, యాదగిరి తిరుపతి, గోడిసెల రాజేందర్, అనుముల తిరుపతి, బొంకూరు మోహన్, చంద్రమౌళి, రామగిరి రమేష్, మంతెన సంపత్ కుమార్, దోనూరి రాజు, గరిగంటి కుమార్, క్రాంతి, అనిల్, సతీష్, విజయ్, శంకర్, దయాల్ శర్మ, ప్రశాంత్, మార్క రాజు, నవీన్ తదితరులున్నారు.

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టం

## రైతు భూములకు పూర్తి భరోసా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా బుగ్గారం, మండలంలో రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమ స్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుం దన్నారు. భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రైతులకు మేలు జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధి కారి మధు సూదన్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు .గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని ,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తహసీల్దార్లు ఎం.డి. మజీద్, ప్రసాద్, రెవిన్యూ అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు

- పెండిరగ్‌లో ఉన్న సాదాబైనమా దరఖాస్తులకు మోక్షం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం రామగుండం మండలంలోని ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏ్కదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. పెండిరగ్‌లో ఉన్న సాధా 2బెనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్‌టిఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహశీల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి!! చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్‌లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, రామగుండం తహశీల్దార్ ఈశ్వర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్/ప్రభాతవార్త:





భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూప కల్పన చేసిందని, దీనితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలకు పరిష్కారం లభించనుందన్నారు. గురువారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టంపై అవ గాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్షి ్మ కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష ్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలి పారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేం దుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను, ఏ అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలి, ఒకవేళ అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్ట మైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించే విధంగా చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవ సరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిం దని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరి ష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్ప గించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలో పేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటా యింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమ ణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగు తాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవ రణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకో వాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసు కుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్షీ ్మ కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్షి ్మ, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్,ఆర్.డి.ఓ మహేశ్వర్, తహశీల్దార్ విజయ్ కుమార్ ఎం.పి.డి.ఓ విజయ్ కుమార్, తదితరులు పాల్గొ న్నారు.

## ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

రాజీవ్ రహదారి పై జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం పెద్దపల్లి మండలం అప్పన్నపేట అందుగులపల్లి శివారులో రాజీవ్ రహదారి పై ఆర్టిసి బస్సు, లారీ ఢీ కొట్టగా, ప్రమాదంలో గాయపడిన 29 మందిని జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, బాధితులందరికీ ఫస్ట్ ఎయిడ్ పూర్తి చేసి, అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రమాదానికి గురైన బాధితులకు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, మరో 10 పదిమంది వైద్య బృందం సకాలంలో అటెండ్ కావడంతో ఎటు వంటి ప్రాణ నష్టం జరగలేదని, ప్రమాద బాధితులకు సత్వరమే మెరుగైన చికిత్స అందించిన వైద్య బృందాన్ని అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గిన్నిస్ బుక్‌లో చోటు దక్కించుకున్న పెద్దపల్లి వాసి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఎంతో ప్రసిద్ధి చెందిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో పెద్దపల్లి వాసి చోటు దక్కించుకున్నాడు. పెద్దపల్లికి చెందిన బోయిని ప్రసాద్ సంగీత వాయిద్యమైన కీబోర్డ్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాడు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ప్రపంచ రికార్డులు అందుకోవాలని పలువురు సంగీత అభిమానులు కోరారు. గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన హాలేల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ మ్యూజిక్ ప్రదర్శన జరిగింది. ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో పాల్గొన్న 1046 మంది విద్యార్థులు గంట సమయంలో కీబోర్డు వాయించి తమ ప్రతిభను కనబరచుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోగా, అందులో పెద్దపల్లి ప్రాంతానికి చెందిన భూం నగర్ నివాసి బోయిని ప్రసాద్ కూడా ఉన్నారు. ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో వీరి ప్రతిభను గుర్తించిన వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆనంద్ రాజన్, హాలేలు మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకులు అగస్టీన్ దండిరగి ఏప్రిల్ 14 న సర్టిఫికేట్ తో పాటు మెడల్ అందించారు. ఈ ఘనత సాధించిన బోయిని ప్రసాద్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అభినందించి , భవిష్యత్తులో అత్యుత్తమ సంగీత ప్రతిభను ప్రదర్శించి, ప్రపంచ రికార్డులు మరిన్ని పొందాలని దీవించారు.

## డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా పులి వెంకటేశ్వర రెడ్డి

**ప్రభాతవార్త ఎలిగేడు:**





డిటిఎఫ్ ఎలిగేడు మండల అధ్యక్షుడిగా నర్సాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు పులి వెంకటేశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిటిహెచ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్ రెడ్డి తెలిపారు గురువారం డిటిహెచ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు మండల ప్రధాన కార్యదర్శిగా నగునూరి రాజేష్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఏ రాములు జి శ్రీవాణి వెంకటేశ్వర్లు కార్యద ర్శులుగా బి శ్రీధర్ డి రామ్మోహన్ సిహెచ్ స్రవంతి జిల్లా కౌన్సిలర్ గా సంతోష్ రెడ్డి రామ్మోహన్ వెంక టేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే విడుదల చేయాలన్నారు ప్రభుత్వం విద్యారంగం పట్ల ప్రత్యేక దృష్టి సారించి పిఆర్సి ని అమలు చేయాలని కోరారు

## ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్ష పదవీ నుంచి దాసరి తొలగింపు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి మండల అధ్యక్ష పదవీ నుంచి దాసరి సతీష్‌ను తొలగిస్తున్నట్లు మండల ఇన్‌ఛార్జి అంబాల నరేష్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ మాదిగ ప్రకటిస్తూ గురువారం ఒక ప్రకటన పేర్కొన్నారు. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన దాసరి సతీష్‌ను రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండల అధ్యక్ష పదవీ నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని సంబరాలు చేసుకోవడం కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్మిషన్ ఇవ్వాలని కోరారు.

## విద్యార్థుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి**

**-ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్**

**-మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఈనెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరుగుతాయని తెలిపారు. రాష్ట్రలలో 8వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పెండిరగ్లో ఉన్నాయన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అద్దె భవనాలలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అరకొర వసతులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రానికి ఇప్పటి వరకు కూడా ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై, పాలక వర్గాలు అవలంబిస్తున్న విధానాలపై మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమం రూపకల్పన చేయడానికి ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజు, మణిరత్నం, అభిరామ్, నాయకులు హరీష్, వినయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఎఐపై అవగాహన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖనిలోని కృష్ణవేణి విద్యాసంస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీపై గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి, ఈడోస్ ఎగ్జిక్యూటివ్ ఎ.రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా!! డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో మార్పు అంటే అది కృష్ణవేణికే సాధ్యం అనే నినాదంతో విద్యార్థులలో విద్యతోపాటు జ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు ద్వారా నేర్పించుటకై పెద్దపల్లి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కృష్ణవేణి పాఠశాలలో రాబోవు సంవత్సరంలో ఎఐ టెక్నాలజీని ప్రారంభిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ టెక్నాలజీ ద్వారా పిల్లలకు చాలా సులువుగా అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, శైలజ, ఉపాధ్యాయ బృందం, పోషకులు ఉన్నారు.

## హెచ్ఓడికి ఫిట్ సెక్రటరీని పరిచయం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1 సిఎస్‌పి ఇన్‌ఛార్జి హెచ్ఓడి హరీష్‌కు టిబిజికెఎస్ జిడికె 1 సిఎస్‌పి ఫిట్ సెక్రటరీ పుప్పాల రవీందర్‌ను యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ గురువారం పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ జాయింట్ సెక్రెటరీ చెల్పూరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాడి శ్రీనివాస రావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, కొప్పుల శ్రావణ్, మీస రాజు, భాస్కర్, తొగరి నరేష్, దేవేందర్, ప్రసాద్, రాజ్ కుమార్, శ్రీనివాసరెడ్డి, అనురాజ్, మల్లారెడ్డి, విక్రమ్, సాధిక్ అలీ, తిరుపతి, కిరణ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గాంధీభవన్ లో మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన గురువారం నిజామాబాద్ , సికింద్రాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాజీమంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.



## జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులు

**జిల్లాలో 17 నుంచి 28 వరకు అవగాహన సదస్సులు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**బ్రాహ్మణపల్లి రైతు వేదికలో భూ భారతి చట్టం అవగాహన**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

భూ సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని, భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్‌కు అధికారాలను అప్పగించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణ పల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,!! భూ సమస్యల పరిష్కరించడమే లక్ష ్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)!! చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.!!

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రేపు సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ఏరియా ఆధ్వర్యంలో మాత రిసెర్చ్ ఇనిస్టూట్!! ఆయుర్వేద స్పెషలిస్టు విశ్వనాథ మహర్షిచే ఆర్‌సిఓఎ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అధికార ప్రతినిధి డి.కిరణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849574706కు సంప్రదించాలని, ఈ అవకాశాన్ని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గత ప్రభుత్వం కాంట్రాక్టు బిల్లులు మంజూరు చేయలేదు

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గత ప్రభుత్వంలో బిల్లులు మంజూరు కాక కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకున్నారని నేడు అభివృద్ధి పనుల నిధులు వెంటనే మంజూరు అవుతున్నాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 10వవార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభించి,వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యం లో టీబీ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల) 10 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్ల ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ 8వ వార్డు భవానినగర్ లో 14లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ గారు.ఎమ్మెల్యే మాట్లాడుతూజగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...మెడికల్ హబ్ గా జగిత్యారాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి.జగిత్యాల మెడికల్ కాలేజీ,నర్సింగ్ కళాశాల,క్రిటికల్ కేర్ యూనిట్ ఇలా అన్ని విధాలుగా అభివృద్ధి.జగిత్యాల జిల్లా గా ఏర్పడ్డ తర్వాత పట్టణ అభివృద్ధికి పరిసర గ్రామాలను శివారు ప్రాంతాలను కలపడం వల్ల అభివృద్ధి..డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో జాప్యానికి కారణం గత ప్రభుత్వ హయంలో నిధుల మంజూరు ఆలస్యమే ప్రధాన కారణం...మెడికల్ కాలేజి మంజూరు చేసి గత ప్రభుత్వం లో నిధులు మంజూరు కాక కాంట్రాక్టర్ చేతులెత్తేసే పరిస్తితి వచ్చింది..పక్క నియోజక వర్గాల్లో సైతం డబల్ బెడ్ రూం ఇండ్ల ను గత ప్రభుత్వం మంజూరు చేయటం జరిగింది అని ఎన్ని పూర్తి చేశారో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాలా జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భారతి రాజయ్య,చుక్క నవీన్, మాజీ ఎంపిటిసి తురగ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసయ్య, మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య,వార్డు నాయకులు ఎల్ జీ రమేష్,గోపి,శ్రీనివాస్,భాస్కర్ రావు,మాధవ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్,చిరంజీవి ప్రవీణ్, కిషోర్ రెడ్డి, నరేష్,ద్ధీ మిలింద్ృ విజయ్ ,అనిల్‌పట్టణనాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భీమునిదుబ్బలో చోరీ కీ యత్నం

కోరుట్ల, ప్రభాతవార్త:

పట్టణంలోని భీముని ప్రాంతంలో గల ఓ ఇంట్లో పట్టపగలే చోరీ యత్నించిన జరిగిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పట్టణానికి చెందిన చింతకుంట రవి అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో చింతకుంట గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లో చొరబడి చోరీకి యత్నించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్లూస్ టీం ద్వారా సాక్షాలను సేకరించారు. బాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య

చందుర్తి,ఏప్రిల్17: ప్రభాతవార్త:



రైతు భరోసా ఇవ్వకుండా, రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో రైతు సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైన పెట్టుబడి సాయం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తామంటూనే రైతులను దోచుకుంటున్నారన్నారు.గత సీజన్ లో బస్తాకు 41.600 గ్రాములు తూకం వేశారని, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో బస్తాకు 42 కిలోలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా అందించడం తోపాటు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంటి బాబురావు,గాజుల సత్తయ్య నాయకులు నాగరాజు,కనుకయ్య, లచ్చిరెడ్డి, సుధాకర్,లక్షి ్మ రాజం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూ

చందుర్తి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు, వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఆ పథకానికి సంబంధించి నైపుణ్యం పై ఇంటర్వ్యూ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్, రుద్రంగి,మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు, ఐకేపీ ఏపీఎం రజిత , డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు ఇంట్స్‌లో అద్భుత విజయాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల లో 202425 విద్యాసంవత్సరానికి నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ తుది దశ ఫలితాలలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, జగిత్యాల1 బ్రాంచ్ విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభతో మొత్తం 139 బహుమతులు గెలుచుకొని శ్రేష్ఠతను చాటారు.విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: గ్రాండ్ ప్రైజ్ (ల్యాప్‌టాప్) – మంజూష (9వ తరగతి) మొదటి బహుమతి (టాబ్) – అక్షర (5వ తరగతి) రెండవ బహుమతి (స్మార్ట్ వాచ్) – నిత్య (6వ తరగతి)ఈ గౌరవాన్ని పురస్కరించుకొని మల్లెంపాటి శ్రీ విద్యా, (డైరెక్టర్), శ్రీ మల్లెంపాటి శ్రీధర్ (చైర్మన్), ఏజీయం ఎం. రాజు ప్రిన్సిపాల్ సచిన్ , కోఆర్డినేటర్ మమత , డీన్ శ్రీనివాస్ కిరణ్ మరియు స్వాతి విద్యార్థులను హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ ఘనత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందనీ, ఇందులో భాగ స్వామ్యం అయిన ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, మరియు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు.







## నేషనల్ హైవే భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

అధికారులతో సమీక్ష సమావేశం

నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు నేషనల్ హైవే భూ సేకరణ పనులను వేగవంతం చేయాలి ఎన్ హెచ్63 మరియు ఎన్ హెచ్ 563 జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం రోజున 17 ఏప్రిల్ 2025 ఎన్ హెచ్63 ఆర్మూర్ నుండి మంచిర్యాల మరియు ఎన్ హెచ్. 563 జగిత్యాల నుండి వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ పనులు వేగవంతం చేయాలని. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి అధికారులతో సమీక్షి ంచారు ఈ ఈ మిషన్ భగీరథ బావులు పైప్ అంచనా విలువలతో వ్యత్యాసం ఉన్నందున నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలన చేసి ప్రతిపాదనలు పంపాలి . ఆర్డీవోలు నేషనల్ హైవే అధికారులను తెలిపిన అవార్డుకు సరైన వివరణలతో తిరిగి అందించాలిఅసిస్టెంట్ డైరెక్టర్ భూమి కొలతలు భూమి రికార్డులు వారికి సర్వే నెంబర్లల కరెక్షన్ ల ఫైలు పూర్తి చేయాలి .ఈ సందర్భంగా ఎన్ హెచ్ 63 మరియు ఎన్ హెచ్563 నేషనల్ హైవే రోడ్డు పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎన్ హెచ్ 63 ఎన్ హెచ్563 నిర్మాణం కోసం చేస్తున్న భూ సేకరణ పనులను అధికారులు సమన్వ యంతో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టాలని, రహ దారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు, నివాసం ఉన్న వారు. ఏర్పాటు చేసుకున్న వసతులపై ప్రభుత్వం నష్టపరిహారం కింద చెల్లించాల్సిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయరహదారి నిర్మాణంలో కోల్పోతున్న భూమి, ఇండ్లు, కట్టడాలు, చెట్లు, బో ర్లు, పైపులైన్లు, ఇతర నిర్మాణాలను పరిశీలించి, వాటికి చెల్లించాల్సిన నష్ట పరిహారం అంచన విలువలను ఆయా శాఖల అధికారులు సమన్వయం. తో కలిసి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ 63 పిడి అజయ్ మణికుమార్. ఎన్ హెచ్ 563 పిడి దుర్గాప్రసాద్ ఆర్డీవోలు ఆర్డీవో జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ , మధుసూదన్ ఎమ్మార్వో లు సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గం లోని పలు ఆత్మీయ కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు మాజీ సర్పంచ్ లు తిరుపతి ప్రవీణ్ శంకర్ మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు అంజన్న గంగిపెల్లి వేణు పెండం గంగాధర్ నరేష్ శేఖర్ సాయి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపురం గ్రామానికి చెందిన సంగేపు రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో శాస్త్ర చికిత్స తదుపరి గురువారం రోజున సంగేపు రాజిరెడ్డి నివాసంలో వారిని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ వారి వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఒళ్ళెం మల్లేశం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నేల 14 తో ముగిసిన రాజీవ్ యువ వికాస్

అప్లికేషన్ ల చివరి రోజు బీర్ పూర్ మండలం లో మొత్తం ఆన్లైన్ లో అప్లికేషన్లు చేసుకున్నవారు 1300 పైన..

అప్లికేషన్ దారులు సోమవారం లోగా దరఖాస్తుల పత్రాలు అందజేయాలి. ఎం.పీ.డీ.వో లచ్చాలు ..

బీర్ పూర్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ ఈనెల 14తో ముగిసింది. బీర్ పూర్ మండలంలో రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్ దారులు1300 పైన.. బీర్పూర్ మండలంలో ఈనెల 14 వరకు రాజీవ్ యువ వికాస్ పథకానికి మొత్తంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీలు కలిసి 1300 కి పైన ఆశవహులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్నట్టు ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. ఎంపీడీవో ఆఫీసులో అందజేసిన దరఖాస్తులు సంఖ్య 920. రాజీవ్ యువ వికాస్ పథకానికి ఆన్లైన్ ద్వారా 1300 కు పైన ఆశవాహూలు అప్లై చేసుకోగా ఇంతవరకు ఎంపీడీవో ఆఫీస్ లో 920 దరఖాస్తు పత్రాలు అందులో నుండి బీసీలు 599 , ఎస్సీ 232, ఎస్టి 100,మైనార్టీలు 10 మంది వరకు మాత్రమే ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ చేసుకున్న దరఖాస్తు పత్రాలను మండల ఆఫీసులో అందజేసినట్టు ఎంపీడీవో తెలిపారు. ఇప్పటివరకు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకుని ఎంపీడీవో ఆఫీస్ లో ఇవన్నీ దరఖాస్తుదారులు 400 ..మండలంలో రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా లబ్ధి పొందటానికి ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్నావా వారిలో ఇంకా 400 వరకు దరఖాస్తుదారులు తమ తమ అప్లికేషన్ పత్రాలను ఎంపీడీవో ఆఫీస్ లో అందజేయలేరు. . అప్లికేషన్ దారులు సోమవారం లోగా దరఖాస్తుల పత్రాలు అందజేయాలి. మండలంలో రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకున్న దరఖాస్తుదారులు తమ తమ దరఖాస్తు పత్రాలను సోమవారం లోగా ఎంపీడీవో ఆఫీస్ లో అందజేయాలని ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకున్న దరఖాస్తుదారులు ఎవరు కూడా నష్టపోవద్దని అదే తమ ఉద్దేశం అని కావున ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారు వీలైనంత తొందరగా దరఖాస్తు పత్రాలను మండల ఆఫీసులో అందజేయాలని సూచించారు. దరఖాస్తు పత్రాలు ఎంపీడీవో ఆఫీస్ లో అందజేసిన వారివి మాత్రమే లోన్ల కోసం పరిశీలిస్తాము. .రాజీవ్ యువ వికాస్ కు ఆన్లైన్లో అప్లై చేసుకున్నవారు తమ దరఖాస్తు పత్రాలను అప్లికేషన్ ఫామ్ తో జత చేసి ఎంపీడీవో ఆఫీస్ లో ఇచ్చిన వారి దరఖాస్తులను మాత్రమే లోన్ల కోసం పరిశీలనలోకి తీసుకొని పరిశీలించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఏ ఒక్కరూ నష్టపోవద్దని అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్న వారు వారి అవగాహన లోపం వలన ఇప్పటివరకు మండల ఆఫీసులో దరఖాస్తు పత్రాలను అందజేయలేరని ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారు అప్లికేషన్ పత్రాలను తమ వద్ద ఉంచుకున్నారని, ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ రాజీవ్ యువ వికాస్ కు అప్లై చేసుకున్న వారి దరఖాస్తు పత్రాలను కచ్చితంగా మండల ఆఫీసులో అందజేసేలా చూడాలని సూచించారు. చాలామంది లబ్ధిదారులకు ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారి ఫోన్ల ద్వారా సమాచారం అందజేస్తున్నామని చాలామంది రెస్పాన్స్ కావటం లేదని రెస్పాన్స్ అయినవారు దరఖాస్తు పత్రాలు ఇస్తున్నారని, ఏది ఏమైనా రాజీవ్ యువ వికాస్ కు అప్లై చేసుకున్న వారు నిరక్ష ్యంl వహించకుండా తమ పత్రాలను మండల ఆఫీసులో సాధ్యమైనంత తొందరగా అందజేయాలని సూచించారు. సాధ్యమైనంతవరకు దరఖాస్తుదారులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్న వారి దరఖాస్తు ఫారాలు మండల ఆఫీసుకు వచ్చి ఇచ్చేలాగా మండల అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని దరఖాస్తుదారులు తమ పత్రాలను అందజేయడానికి ఇప్పటికే చాలా రోజులు గడిచిపోయాయి అని చివరగా సోమవారం లోగా దరఖాస్తు పత్రాలను ప్రతి ఒక్కరూ మండల ఆఫీసులో అందజేయాలని ఎంపీడీవో లచ్చాలు సూచించారు.

## బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అట్టుడుతోంది. అనేక జిల్లాలలో వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఒక సామాజిక వర్గం వారు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇక కేంద్ర బలగాలను అక్కడ పెట్టాలని సూచనలు వచ్చిన నేపథ్యంలో కేంద్రం బీఎస్ఎఫ్ జవాన్లను పంపించింది. అయినా కూడా బెంగాల్ లో మంటలు ఆరడం లేదు. ముర్షిదాబాద్ లో అల్లరులు తీవ్ర స్థాయిలో జరుగుతున్నాయి. అక్కడ ఒక వర్గం వారు హిందువుల ఇళ్ళ మీదకు దాడులు చేసి మరీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అక్కడ ఉన్న హిందువులు తమ ఇళ్లను వదిలేసి పారిపోయే పరిస్థితి కనిపిస్తోంది అని అన్నారు. బంగ్లా దేశ్ నుంచి గత కొన్ని ఏళ్ళుగా అక్రమంగా వచ్చిన తీవ్ర వాదులు వారి ముఠాలతో ఈ ప్రాంతాలలో ఎప్పుడూ ఘర్షణలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. వెంటనే పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలి భారత్ సురక్ష సమితి డిమాండ్ చేస్తుంది...ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిదిళీ రాజు, పుప్పాల సత్యనారాయణ , చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లూ, నరేందులా శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, భోగ ధేవన్న, బషెట్టి దుబ్బరజం, గడసూ భూమయ్యా, బండారి మల్లికార్జున్, బొందుకూరి శ్రీనివాస్, కొత్తకొండ బాలయ్య తదితరులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

**కార్యకర్తలు భారీగా తరలి రావాలి.**

.ముస్తాబాద్ , ప్రభాతవా



ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఈ నెల 27వ తేదీన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు ముస్తాబాద్ మండలం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కలని తోట ఆగన్న అన్నారు. ముస్తాబాద్ మండల మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు నివాసంలో ముస్తాబాద్ మండల అన్ని గ్రామాల బిఅర్ఎస్ పార్టీ నేతలతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. కేసీఆర్ బహిరంగ సభ సమయ సందర్భాన్ని వివరించారు. కేసీఆర్ బహిరంగ సభతో దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బి ఆర్ ఎస్ సిద్ధంగా ఉంది బి ఆర్ ఎస్ ను ఆశీర్వదించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా కు భూమి పూజ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా కు గురువారం భూమి పూజ చేశారు. ఇండ్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నివాస యోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ అబ్దుల్ హకీమ్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి జంక్షన్ స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అయాజ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని జంక్షన్ లలో ముఖ్యమైన జంక్షన్ కొత్తపల్లి జంక్షన్ అని, దీనిని ఏర్పాటు చేయబోతున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. కొత్తపల్లి జంక్షన్ ఏర్పాటు స్థలాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఇల్లందకుంట, ధర్మారం, కొత్తపల్లి వెళ్ళు దారిలో ఉన్న ప్రధాన కూడలి కొత్తపల్లి కూడలి (జంక్షన్) అని, ప్రజలకు ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జంక్షన్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రూ. 15 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన నిధులకై సిడిఎంఏకు లేఖ పంపినట్లు తెలిపారు. ఇల్లందకుంట సీతారామ చంద్ర స్వామి ఆలయానికి వెళ్ళే వారు, ధర్మారం వైపు వెళ్ళేవారు, కొత్తపల్లి వారికి ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా చూస్తామన్నారు. ఈ జంక్షన్ ను చూడగానే జమ్మికంట అభివృద్ధి తెలియాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ నరేష్, టిపిఓ శ్రీధర్, ఆర్ఐ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజ!!**

**అధికారులతో కలిసి పలు కేంద్రాలు ప్రారంభోత్సవం**

గంభీరావుపేట, ప్రభాతవార్త



:రైతులకు అందుబాటులో రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వము మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. గురువారము గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 17 కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలన్నారు. సన్న వడ్లకు ప్రభుత్వము అదనంగా 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తి తమ దృష్టికి తీసుకొచ్చినట్లైతే తగిన నివారణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, ఏపిఎం సుదర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి లతోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం - 2025 సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్ - 4 లో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎస్. పద్మ ఈనెల 8వ తేది నుంచి 22వ తేది వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయని, గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డపుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, సంరక్షణ పట్ల గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. శిశువు పుట్టినప్పటి నుంచి 1000 రోజుల వరకు మానిటర్ చేయనున్నారు. పోషక విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 8వ తేది నుంచి ప్రారంభించిన పోషణ పక్షం - 2025 (పోషణ పక్వాడీ) కార్యక్రమం ఈనెల 22వ తేదీ వరకు కొనసాగనుంది. తల్లులు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా కార్యక్రమం కొనసాగనుంది. చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులను పోషకాహారం లోపం నుండి విముక్తులను చేసేందుకు ఈ పోషణ పక్వాడి కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. పోషణ పక్షం కార్యక్రమాలు, వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్డి ఉపయోగం, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం, సురక్షితమైన నీటిని తాగడంపై అవగాహన కల్పించడం జరుగుతుంది. రక్త పరీక్ష శిబిరాలు నిర్వహించడం, ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ఉపయోగంలో భాగంగా వంటకాల ప్రదర్శన, పోషణ ట్రాకర్ లబ్ధిదారుల మాడ్యూల్ ను పరిచయం చేసేందుకు గర్భిణులు, బాలింతలు, కౌమర బాలికలకు సంరక్షులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్స్ సువర్ణ, అరుంధతి, ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు, ఎఎన్ఎం శశికళ, ఆశా వర్కర్స్ సుమలత, కవిత, తల్లులు ప్రవళిక, మౌనిక, మమత, శృతి, బిందు, సుచిత, ఆవిల, కిషోర బాలికలు, ప్రసన్న, సంధ్యారాణి, స్మైలీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది

**-- ఎంపీడీవో బాబు, ఎంఈఓ శ్రీధర్**

కమలాపూర్, ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారని ఎంపీడీవో గుండె బాబు తెలిపారు. కమలాపూర్ లోని ఎంపిపిఎస్ (ఎస్సీ) పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కరపత్రాలను ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ కె. శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు రాష్ట్ర, దేశ స్థాయిలో అత్యున్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రలోభాలకు లోను కాకుండా తమ పిల్లలను నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ బడులలో చేర్పించి విద్యార్థుల ఉజ్వల భవితవ్యం కోసం బాటలు వేయటంలో అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ బడులలో కూడా కంప్యూటర్ ద్వారా విద్యాబోధన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లిక్, ఉపాధ్యాయులు సువర్ణ, అరుంధతి, ప్రభావతి, అతీక్ షాతమా, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్ర, సిఆర్పిలు సుభాష్, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**-- శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో 2025 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు 13 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని, ఈ 13 రోజులు కార్యక్రమాల్లో వేలమంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషం అని ఉన్నారు. ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు, పెద్ద రథం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ ధర్మకర్తల మండలి తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని, ధర్మకర్తల మండలి దేవస్థానం అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామని అన్నారు. మాకు సహకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ , హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు, విద్యుత్ శాఖ, మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, మండల ప్రజలకు, దేవస్థానం యొక్క అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని, ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు, ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్, రవి కిరణ్, గోపాల్ రెడ్డి, మల్లేష్, కిషన్ రెడ్డి, లావణ్య, శ్రీనివాస్, చిరంజీవి, రామ్ రెడ్డి, నాగరాజు, మధుకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజేందర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

